TELANGANA MUCHATLU
తెలంగాణ ముచ్చట్లు
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | బుధవారం-05- నవంబర్ 2025 | సంపుటి : 3 | సంచిక : 157 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in




# బీజేపీ-బీఆర్ఎస్ చీకటి ఒప్పందాన్ని చెండాడి...
# మూడు రంగుల జెండా ఎగరేద్దాం

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అల, ప్రజాస్వాగతం ఉప్పెనలా: సీఎం రేవంత్ రెడ్డి

## రహమత్‌నగర్ ర్యాలీకి ప్రజలు భారీగా స్పందన, కాంగ్రెస్ జెండాలతో ఉత్సాహం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా రహమత్‌నగర్‌లో నిర్వహించిన ర్యాలీ జనసంద్రంగా మారింది. అక్కాచెల్లెమ్మలు, యువత, పెద్దలు, పిల్లలు ఇలా అన్ని వర్గాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని సీఎం రేవంత్‌రెడ్డికి ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రాంతమంతా కాంగ్రెస్ జెండాలతో అలంకరించబడగా, ప్రజలు జెండాలు పట్టుకుని నినాదాలతో ర్యాలీని ఉత్సాహభరితంగా మార్చారు. బీజేపీ-బీఆర్ఎస్ "చీకటి ఒప్పందం" జూబ్లీహిల్స్‌లో బయటపడిందని రేవంత్ ఆరోపించారు. రెండు పార్టీల మధ్య ఉన్న గోప్య అంగీకారాన్ని ప్రజలు గుర్తించినట్లు అన్నారు. "చీకటి ఒప్పందా



లను చెండాడి.. జూబ్లీహిల్స్‌లో మూడు రంగుల జాతీయ జెండా ఎగరేలా చేద్దాం" అని ప్రజలను ఉద్దేశించి పిలుపునిచ్చారు.

మిగతా 2లో

## జర్మనీ పెట్టుబడులకు హాట్ స్పాట్‌గా అవతరించనున్న హైటెక్ సిటీ

### గ్లోబల్ ఇన్నొవేషన్ మ్యాప్‌లో హైదరాబాద్ – జర్మనీ భాగస్వామ్యం కీలకం

### జర్మనీ సంస్థల పెట్టుబడులకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

హైదరాబాద్‌ను గ్లోబల్ ఇన్నొవేషన్ హబ్‌గా అభివృద్ధి చేసే దిశలో తెలంగాణ ప్రభుత్వం వేగం పెంచింది. జర్మనీకి చెందిన పెట్టుబడిదారులు, సంస్థలు

మిగతా 2లో



## జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో మైనారిటీలకు కాంగ్రెస్ అండ

- దేశం నుంచి గ్రామం వరకు కాంగ్రెస్‌నే నిజమైన సెక్యులర్ పార్టీ : ఉత్తమ్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా యూసుఫ్‌గూడలో మైనారిటీలతో సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ సీనియర్ నేత ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్‌నే నిజమైన సెక్యులర్ పార్టీగా పేర్కొన్నారు. ఢిల్లీ నుంచి గల్లీ వరకు సెక్యులర్ విలువలను కాపాడే ఏకైక పార్టీ కాంగ్రెస్‌నే అని, దేశ వ్యాప్తంగా బీజేపీని ఎదుర్కొని ఓడించే శక్తి కూడా కాంగ్రెస్‌కే ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతు ఇవ్వాలని మైనారిటీలను కోరారు. మైనారిటీల సాధికారత కోసం విద్య, ఉపాధి రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఉత్తమ్ వివరించారు. దేశంలోనే అత్యధిక మైనారిటీ సంక్షేమ బడ్జెట్ తెలంగాణలో ఉందని తెలిపారు. మైనారిటీ కాలేజీలకు 2,200 కొత్త ఇంజినీరింగ్ సీట్లు మంజూరు చేసినట్లు చెప్పారు.

మిగతా 2లో



## ప్రభుత్వ సంక్షేమం ప్రజల దాకా..

- 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఫైన్ రైస్, రేషన్ కార్డులు – రేవంత్ ప్రభుత్వ పథకాలు మైనారిటీలకు ఉపశమనమన్న మంత్రి
- స్థానిక, నిబద్ధత గల నాయకుడిగా నవీన్ యాదవ్‌కు మద్దతు తెలపాలని పిలుపు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా యూసుఫ్‌గూడ డివిజన్‌లోని మైనారిటీ నాయకులతో సమావేశంలో మంత్రి పోన్నం ప్రభాకర్ పాల్గొన్నారు.



మిగతా 2లో

## స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు సీరియస్

### 24లోపు తేదీ ప్రకటించండి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. పంచాయతీల పదవీకాలం పూర్తై చాలాకాలం అయినా ప్రభుత్వం ఇప్పటివరకు ఎన్నికల నిర్వహణపై స్పష్టత ఇవ్వకపోవడం పట్ల

మిగతా 2లో



## ఆస్తి వివాదంపై రియల్టర్ కిడ్నాప్

### మాజీ భార్య సహా 10 మంది అరెస్ట్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

అంబర్‌పేటలో రియల్టర్ మంత్రి శ్యామ్ కిడ్నాప్ ఘటన వెలుగులోకి రావడంతో నగరంలో కలకలం రేగింది. రూ.20 కోట్ల విలువైన ఆస్తి విక్రయంపై వివాదం కారణంగా, శ్యామ్‌ను ఆయన మాజీ భార్య మాధవీలత అపహరించేందుకు పథకం రచించినట్లు దర్యాప్తులో వెలుగు చూసింది. ఈ కేసులో మాధవీలతతోపాటు మొత్తం పది మందిని పోలీసులు అరెస్టు చేశారు. మరో నలుగురు పరారీలో ఉండగా, వారి కోసం గాలింపు కొనసాగుతోంది.



మిగతా 2లో

## ఆన్‌లైన్ లోన్ యాప్ రాకెట్లపై సైబర్ క్రైమ్ దాడులు

### ఖమ్మం, నాగర్‌కర్నూల్‌లో అనేక మంది అరెస్టు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ సైబర్ క్రైమ్ విభాగం ఈరోజు ఖమ్మం, నాగర్‌కర్నూల్ జిల్లా ప్రాంతాల్లో ఒక సమన్వయ దాడు నిర్వహించి ఆన్‌లైన్ లోన్ యాప్ల పేరుతో నానా రీతుల్లో పత్తిళ్ళనేగంట చూపించే రాకెట్లు నడిపిన అనేక మంది నిందితులను అరెస్ట్ చేసింది. పోలీసు మూల ఆలాంటి సంస్థల నుంచి అందిన సమాచారం ప్రకారం, ఈ గ్యాంగ్ తెలుగు రాష్ట్రాల్లోనూ, రాష్ట్రం బయటలూ విస్తరించి సంక్లిష్టంగా పని చేస్తుంది.

కొంతమంది బాధితులకు తొలుత చిన్న మొత్తాల్లో లోన్లు మంజూరు చేయించి, తర్వాత భారీ వడ్డీలు, బెదిరింపులు, లేక ఫేక్ కేసుల బెదిరింపుల ద్వారా ఋణాన్ని పెంచి అడిగే పద్ధతిలో నిధులు



వసూలు చేయడం ఈ నెట్వర్క్ పని విధానం. అలాగే సామాజిక మాధ్యమాల్లో అవమానపూరక పోస్టులు పెట్టడం, వ్యక్తిగత వివరాలను నిఖార్సైన మోసంతో పంపిణీ చేయడం వంటి రీతుల ద్వారా బాధితులను నాభికొల్పుతున్నట్లు పోలీసులు గుర్తించారు.

మిగతా 2లో



## జూబ్లీహిల్స్ ఎన్నిక కారు x బుల్డోజర్ గా మారింది: కేటీఆర్

- కాంగ్రెస్ గెలిస్తే పేదల ఇళ్లపై బుల్డోజర్లు వస్తాయన్న కేటీఆర్ హెచ్చరిక
- ప్రజా సంక్షేమం, విద్య, ఉద్యోగుల అంశాల్లో రేవంత్ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కారు - బుల్డోజర్ పోటీగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సోమాజీగూడలో నిర్వహించిన రోడ్‌షోలో మాట్లాడుతూ కాంగ్రెస్ తిరిగి గెలిస్తే పేదల ఇళ్లపై బుల్డోజర్లు నడుస్తాయని, ప్రజలను ఆదుకునే నాయకత్వం ఉండకపోవచ్చని ఆయన హెచ్చరించారు. రెండు సంవత్సరాల్లోనే కాంగ్రెస్ ప్రజా సంక్షేమ పథకాలను దెబ్బతీసిందని ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తును కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాదంలోకి నెట్టిందని కేటీఆర్ విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా భరోసా కార్డు అమలు కాలేదని ప్రశ్నించారు. రీయింబర్స్‌మెంట్ నిలిచిపోవడంతో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, అగ్రవర్ణాల పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

మిగతా 2లో

## రైతు, విద్య, ప్రాజెక్టుల... సమస్యలతో మగ్గుతున్న తెలంగాణ

### జాగృతి బాటలో కవిత ఆగ్రహ ఫైర్

ఆదిలాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికి ప్రారంభించిన జాగృతి జనం బాట కార్యక్రమం ఆదిలాబాద్ జిల్లాకు చేరుకుంది.

మిగతా 2లో



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక

# బీజేపీ-బీఆర్ఎస్ చీకటి ఒప్పందాన్ని చెండాడి...
# మూడు రంగుల జెండా ఎగరేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్‌ను గెలిపించడం అంటే ప్రజా విలువలు, రాజ్యాంగ భావాలను గెలిపించటమేనని ఆయన పేర్కొన్నారు.

జూబ్లీహిల్స్ ప్రజలు ఈ ఉపఎన్నికను కేవలం ఓటు యుద్ధంగా కాకుండా, ప్రజాస్వామ్యం, సెక్యులర్ విలువలను కాపాడే పోరాటంగా చూస్తున్నారని రేవంత్ తెలిపారు. యువత, మహిళలు అధిక సంఖ్యలో రావడం కాంగ్రెస్ తరఫున శుభసూచకమని పేర్కొన్నారు. రహమత్‌నగర్ వీధులు ప్రజల ఉత్సాహంతో నిండిపోయాయని, ఇది జూబ్లీహిల్స్ ఫలిత దిశను స్పష్టంగా సూచిస్తోందని చెప్పారు.

కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ స్థానికుడు, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి, సమస్యల పరిష్కారం, అన్ని వర్గాల సాధికారత కోసం నవీన్ యాదవ్‌ను గెలిపించాలంటూ పిలుపునిచ్చారు. "మీలో ప్రతి ఒక్కరు ఒక కాంగ్రెస్ జెండా చేతబట్టి, ఓటు వేసి, మార్పు సంకేతం ఇవ్వాలి" అని రేవంత్ వ్యాఖ్యానించారు.



# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో మైనారిటీలకు కాంగ్రెస్ అండ

(మొదటి పేజీ తరువాయి)

అదనంగా ఒక లా కాలేజ్, ఒక ఫార్మసీ కాలేజ్‌ను మైనారిటీల కోసం ఆమోదించటం ద్వారా ఉన్నత విద్యా అవకాశాలు విస్తరించాయని ఆయన పేర్కొన్నారు.

4% ముస్లిం రిజర్వేషన్‌ను కాపాడేందుకు కాంగ్రెస్ సుప్రీంకోర్టులో బలంగా వాదిస్తున్నదని ఉత్తమ్ తెలిపారు. మైనారిటీల హక్కులు, సంక్షేమం, విద్య, ఉపాధి అవకాశాలకు భంగం కలిగే ఏ చర్యనైనా కాంగ్రెస్ అడ్డుకుంటుందని హామీ ఇచ్చారు. మైనారిటీలను కేవలం ఓటు బ్యాంక్‌గా చూడకుండా వారి అభివృద్ధి కోసం స్పష్టమైన విధానాలు అమలు చేస్తోందని వివరించారు.



"న్యాయం, సమానత్వం, సమగ్ర అభివృద్ధి మా సిద్ధాంతం. మైనారిటీల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలు గమనిస్తున్నారు" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు సెక్యులర్ విలువలను కాపాడాలనుకుంటే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ఓటు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

# జర్మనీ పెట్టుబడులకు హాట్ స్పాట్‌గా అవతరించనున్న హైటెక్ సిటీ

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర అభివృద్ధి యాత్రలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కోరారు. ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్ రంగాల్లో జర్మనీ కంపెనీల పెట్టుబడులు రాష్ట్రానికి అవసరమైన సాంకేతిక పురోగతికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు.

చెన్నై జర్మనీ కాన్సులేట్ జనరల్ కాన్సుల్ జనరల్ మైఖేల్ హాస్పర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం మంగళవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సమావేశమైంది. ప్రముఖ బహుళజాతి కంపెనీ డుయిష్ బోర్సా హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ వివరాలను సీఎం కు అందజేశారు. రెండు సంవత్సరాల్లో ఈ జీసీసీ ద్వారా వెయ్యి మందికి ఉద్యోగాలు సృష్టించనున్నట్లు జర్మనీ ప్రతినిధులు వివరించారు.

హైదరాబాద్‌ను జీసీసీ కోసం ఎంచుకున్నందుకు జర్మనీ బృందానికి సీఎం ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో పరిశ్రమలకు కావలసిన వాతావరణం, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

తెలంగాణ విద్యార్థులకు జర్మన్ భాషా శిక్షణ అందించేందుకు జర్మన్ టీచర్లను హైదరాబాద్‌లో నియమించే అవకాశాన్ని పరిశీలించాలని సీఎం కోరారు. విదేశాల్లో ఉపాధి అవకాశాల కోసం టామ్‌కామ్ ద్వారా నైపుణ్యాభివృద్ధి, వృత్తిపరమైన శిక్షణ, స్కిల్ వర్క్‌లో జర్మనీ సహకరించాలని అభ్యర్థించారు.



ఈ సమావేశంలో డుయిష్ బోర్సా సీఐఓ క్రిస్టోఫ్ బోమ్, జర్మనీ గౌరవ కాన్సుల్ (ఏపీ, తెలంగాణ) అమిత ఆర్ దేశాయ్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమం ప్రజల దాకా..

(మొదటి పేజీ తరువాయి)

మహ్మూద్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, మహమ్మద్ అజర్‌ఉద్దీన్ సహా పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీలను సాధికారత వైపు తీసుకెళ్తుందని పొన్నం పేర్కొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న కీలక సంక్షేమ పథకాలను మంత్రి వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడంతో పాటు, పేద కుటుంబాలకు ఫైన్ రైస్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కొత్త రేషన్ కార్డుల జారీతో మరింత మంది కుటుంబాలు సంక్షేమం పరిధిలోకి వస్తున్నాయని చెప్పారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమం ఇంటింటికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.



మైనారిటీలను కేవలం ఓటు బ్యాంక్‌గా కాకుండా, వారి విద్య, ఉపాధి, జీవనోపాధి రంగాల్లో అవకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సమగ్ర అభివృద్ధి పథకాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. జూబ్లీహిల్స్ ప్రాంతంలో మైనారిటీల సమస్యలను పరిష్కరించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టినట్లు తెలిపారు.

జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం స్థానిక సమస్యలను అర్థం చేసుకొని పనిచేసే నాయకుడిగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ సరైన వ్యక్తి అని మంత్రి అన్నారు. నవీన్ యాదవ్‌కు మైనారిటీల నుండి విశేష ఆదరణ లభిస్తోందని పేర్కొన్నారు. ఉపఎన్నికలో నవీన్ యాదవ్‌కు మద్దతు తెలుపి భారీ మెజారిటీతో గెలిపించాలని సమావేశంలో పాల్గొన్న మైనారిటీ నాయకులకు, ఓటర్లకు మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు సీరియస్

(మొదటి పేజీ తరువాయి)

కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వెంటనే చర్యలు తీసుకోకపోతే ఎన్నికల ప్రక్రియ మరింత ఆలస్యం అవుతుందని వ్యాఖ్యానించింది.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 243E ప్రకారం పంచాయతీల కాలపరిమితి ముగిసిన ఆరు నెలల లోపే ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని హైకోర్టు గుర్తుచేసింది. ఈ నిబంధనను ఉల్లంఘించడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్థానిక సంస్థలు కీలకమని, వాటిని నిలువరించే ప్రవర్తన అసహనీయమని పేర్కొంది.

ఎన్నికల షెడ్యూల్‌పై స్పష్టత కోరుతూ జరిగిన విచారణలో ఎన్నికల కమిషన్ తమ వాదనలు వినిపించింది. బీసీ రిజర్వేషన్ల విషయంలోనే తమకు అభ్యంతరం ఉందని, ఎన్నికలు నిర్వహించడంపై ఎలాంటి అభ్యంతరం లేకపోయిందని ఎస్ఈసీ కోర్టుకు తెలిపింది. అయితే, బీసీ రిజర్వేషన్‌కు సంబంధించిన సమస్య పరిష్కారం వరకూ ఆ గ్రామాలను పక్కన పెట్టి మిగతా గ్రామాలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనపై హైకోర్టు గట్టిగా అభ్యంతరం వ్యక్తం చేసింది. పాక్షికంగా గ్రామాలను వేరు చేసి ఎన్నికలు నిర్వహించడం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధం అని వ్యాఖ్యానించింది. రిజర్వేషన్ల సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం, ఎస్ఈసీ సమగ్ర ప్రణాళికతో ముందుకు రావాలని సూచించింది. అన్ని గ్రామాలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే విధానమే సముచితమని కోర్టు అభిప్రాయపడింది.



చివరగా, హైకోర్టు తెలంగాణ ప్రభుత్వానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ ఈ నెల 24వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికల తేదీ ప్రకటించాల్సిందే అని ఆదేశించింది. ఇకపై ఆలస్యం ఏ మాత్రం సహించబోమని, ప్రభుత్వం రాజ్యాంగపరమైన బాధ్యతను నిర్వర్తించాలని కోర్టు తేల్చి చెప్పింది. ఈ ఆదేశాలతో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల చర్చ మళ్లీ హీట్ అయ్యింది.

# ఆస్తి వివాదంపై రియల్టర్ కిడ్నాప్

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అమెరికాలో నివసిస్తున్న సమయంలో శ్యామ్, మాధవీలతను వివాహం చేసుకున్నాడు. అయితే విభేదాలు రావడంతో మూడేళ్లకే విడాకులు తీసుకున్నారు. అనంతరం శ్యామ్ తన పేరును మార్చుకుని, ఫాతిమా అనే మహిళను రెండో వివాహం చేసుకున్నాడు. శ్యామ్ తండ్రి నుంచి వచ్చిన రూ.20 కోట్ల విలువైన ఆస్తిని విక్రయించడం మాధవీలత ఆగ్రహానికి కారణమైంది. దీంతో తన స్నేహితుడు సాయి సహకారంతో కిడ్నాప్ ప్లాన్ చేసింది.

అక్టోబర్ 29న అంబర్‌పేట డీడీ కాలనీలో శ్యామ్ ఇంటిపై దాడి చేసి, కిరాయికి తీసుకున్న రెండు కార్లలో చెర్లపల్లి ప్రాంతానికి కిడ్నాప్ చేశారు. శ్యామ్‌ను విడుదల చేయడానికి రూ.1.5 కోట్లు డిమాండ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే శ్యామ్ చాకచక్యంగా వ్యవహరించి, కిడ్నాప్ సమయంలోనే తన స్నేహితుడికి ఫోన్ చేసి సమాచారం అందించాడు. వెంటనే ఆయనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, పోలీసులు వేగంగా స్పందించారు.

సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా సంఘటనను విశ్లేషించిన పోలీసులు, ముఠాలో భాగమైన 14 మందిలో 10 మందిని అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి మూడు కార్లు, రెండు బైక్‌లు, ఎనిమిది మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మరో నలుగురిని త్వరలో పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్టు పోలీసులు వెల్లడించారు.

శ్యామ్‌ను సురక్షితంగా రక్షించడం వల్ల అంబర్‌పేట ప్రాంతంలో ఉత్కంఠ పరిస్థితి తొలగిందని, కేసుకు సంబంధించి మరిన్ని వివరాలు వెలుగు చూసే అవకాశం ఉందని పోలీసులు పేర్కొన్నారు.

# ఆన్‌లైన్ లోన్ యాప్ రాకెట్లపై సైబర్ క్రైమ్ దాడులు

(మొదటి పేజీ తరువాయి)

పోలీసుల ప్రకటన ప్రకారం, నిందితుల వద్ద నుండి అనేక మొబైల్ ఫోన్లు, కంప్యూటర్ డేటా స్టోర్ చేసే పరికరాలు, నకిలీ యూజర్ అకౌంట్‌లు, బ్యాంక్ లావాదేవీ వివరాలకు సంబంధించిన డాక్యుమెంట్లు స్వాధీనం చేశారు. ఇప్పటికే ఫిర్యాదుల్లో పేర్కొన్న అనేక బాధితుల ఖాతాల్లో నుండి అనుమానాస్పద ట్రాన్స్‌ఫర్లు డిబర్ట్ చేసి, సంబంధిత బ్యాంకులతో సమన్వయంగా ఫ్రోజెన్ చేసిన చర్యలు చేపట్టారు.

బాధితుల ముక్తుల భౌతికఆర్థిక మరియు మానసిక ప్రభావం గురించి స్థానిక సంఘాల నాయకులు, ఉమ్మడి బాధిత సంఘాలు అధికారులు చిత్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న పట్టణ ప్రాంతాల్లోనూ, గ్రామీణ ప్రాంతాల్లోనూ మర్యాదపూర్వక జీవనాధారాలైన ప్రజలు ఉద్దేశంగా లక్ష్యంగా మారుతున్న సందర్భాలు వెల్లుచెప్పుతున్నాయి. పోలీసు నిఘా ప్రకారమే ఈ గ్యాంగ్‌కి కొంతమంది పాక్షిక ఫ్రంట్ ఏజ్‌లు కూడా ఉంటూ, బాధితులను ఎదుర్కొనడానికి సులభంగా ఎక్కువ ప్రమాదకరత కలిగిస్తున్నట్లు గుర్తించారు.

సైబర్ క్రైమ్ అధికారులు ప్రజలకు

అనుమానాస్పద ఆన్‌లైన్ లోన్ యాప్‌లను దేగకుండా తొలుత వెరిఫై చేయండి ఏ సంస్థ ద్వారా ఆ ప్రొడక్ట్ అందుతున్నదో వెబ్‌సైట్, కంపెనీ లైసెన్స్, వినియోగదారుల రివ్యూలు అర్చించండి.

ఎవరితోనూ మీ బ్యాంక్ వినియోగదారుల వివరాలు, OTP, డెబిట్/క్రెడిట్ కార్డ్ సంఖ్య, UPI PIN ను షేర్ చేయొద్దు.

అనవసరంగా వ్యక్తిగత డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేయవద్దు; వెర్విఫై చేయని ప్లాట్‌ఫారమ్‌లకు పరచవద్దు.

ఏదైనా బెదిరింపులు లేదా డబ్బుల డిమాండ్ల గురించి వచ్చినపుడు వెంటనే స్థానిక సైబర్ క్రైమ్ పోలీసుల కార్యాలయానికి ఫిర్యాదు చేయండి. డిజిటల్ ట్రయిల్ కోసం అన్ని సంభంధిత మెసేజ్‌లు, కాల్ రికార్డులు, స్క్రీన్‌షాట్‌లు భద్రపరచండి.

పత్రికీయులతో ఉన్న సంక్షిప్త సంభాషణలో సైబర్ క్రైమ్ డీటెక్టివ్స్ చెప్పారు. "ఈ కేసుల్లో నేరగాళ్లు ఎంతో బాగానే ఆన్‌లైన్‌లో తమ



నిర్మాణాన్ని దాచుకుని పనిచేస్తున్నారు. కానీ డిజిటల్ ఫోరెన్సిక్ టూల్స్, బ్యాంకింగ్ సంస్థలతో కలిసి వేగవంతంగా కలిసి పని చేయడంతో వారి పళ్లు విరిసిపోయాయి. ఇంకా తగ్గని భాగాలు ఉన్నప్పటికీ మిగతా ప్రధాన కార్యకర్తలను కూడా త్వరలో పట్టే లక్ష్యంగా పరిశోధనలు కొనసాగుతున్నాయి." అని పేర్కొన్నారు.

ఖమ్మం, నాగర్‌కర్నూల్ జనాభాలో ఆన్‌లైన్ ఆర్థిక సేవలపై నుండి వ్యక్తుల నమ్మకం కొంత మేర తగ్గినట్టు స్థానిక వ్యాపారి, వినియోగదారుల అభిప్రాయాలు తెలిపారు. అయితే పోలీసులు, బ్యాంకులు కలసి తీసుకొనిన రక్షణ చర్యలు, బాధితులకు న్యాయ సహాయం అందించడం ప్రారంభించడంతో మళ్లీ స్థితి కొనసాగుతోందని వెల్లడించారు.

డిజిటల్ ఫైనాన్స్ విప్లవం దేశ వ్యాప్తంగా ఆర్థిక లావాదేవీని సులభతరం చేసినప్పటికీ, నియంత్రణ, వినియోగదారుల అవగాహన లేకపోవడం కారణంగా ఈ తరహా క్రైమ్‌లు వేగంగా పెరుగుతున్నాయి. చిన్నపాటి లోన్లతో ప్రారంభించి వినియోగదారుడిని ఇబ్బంది పెడుతూ పెద్ద మొత్తాలను వసూలు చేసే సంక్లిష్ట రాకెట్లపై కఠిన చర్యలు తీసుకోవడం అవసరం. ప్రభుత్వ పక్కన ప్రైవేటు ఫిన్‌టెక్ ప్లేయర్లు, ఊహించిన రిస్క్‌లను తగ్గించేందుకు కలిసి పని చేయాల్సిన అవసరం ఈ ఘటన మరింత స్పష్టం చేసింది.

ప్రస్తుత స్థితిలో కేసు ఇంకా నెట్టె లో ఉంది; మరిన్ని అరెస్టులు, అదనపు ఆధారాల స్వాధీనం, మరియు విచారణ జరగనున్నట్లు సైబర్ క్రైమ్ అధికారులు తెలిపారు. బుధవారం నుండి జరిపే విచారణలో అతిథి ఖాతాల ఫ్లోలు, లాగ్స్,ఇమెయిల్ ట్రేసింగ్ పూర్తిగా పరిశీలించి, గ్యాంగ్ నెట్‌వర్క్‌ను పూర్తిగా ఛేదించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అధికారులు జోరుగా చెప్పారు.

# రైతు, విద్య, ప్రాజెక్టుల... సమస్యలతో మగ్గుతున్న తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై తీవ్రమైన అసంతృప్తి వ్యక్తం చేశారు. "సామాజిక తెలంగాణ సాధన మా లక్ష్యం. మా అజెండాను నచ్చిన వాళ్లూ, నచ్చని వాళ్లూ స్వాగతం" అని కవిత స్పష్టం చేశారు.

రైతుల సమస్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన కవిత, పత్తి రైతుల దుస్థితి చూసి మనసు కలచుకుపోయిందని చెప్పారు. మొంథా తుపాను ప్రభావం ఉంటుందని ముందే తెలిసినా, ప్రజా ప్రతినిధులు ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. తేమ శాతం పేరుతో రైతులను దోచుకోవద్దని హెచ్చరిస్తూ, కలెక్టర్‌తో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకునేలా ఒత్తిడి తీసుకువచ్చినట్లు వెల్లడించారు. "రైతును విస్మరించే రాజ్యం ఎప్పుడూ బాగుండదు" అని కవిత వ్యాఖ్యానించారు.

విద్యా రంగం పరిస్థితిని కవిత తీవ్రమైన పదజాలంలో విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో ప్రైవేట్ కళాశాలలు బంద్ చేస్తున్నాయని, విద్యార్థుల భవిష్యత్తు పణంగా పెడుతున్న ప్రభుత్వాన్ని ఆమె తీవ్రంగా విమర్శించారు. "కాంట్రాక్టర్లకు డబ్బులు ఇస్తారు... కానీ పేద విద్యార్థులకు ఫీజు ఇచ్చేది లేదు. విద్య లేకుండా పేదలను నాశనం చేస్తున్నారు" అంటూ వ్యాఖ్యానించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్య పరిష్కారం కోసం తన వంతు పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు.



ఆదిలాబాద్ జిల్లాలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను పలు ఉదాహరణలు చూపిస్తూ కవిత ప్రభుత్వం, స్థానిక ప్రజా ప్రతినిధులపై సీరియస్‌గా ప్రశ్నలు వేశారు. ముఖ్యంగా చనాఖా-కొరటా ప్రాజెక్ట్ వ్యయం 300 కోట్ల నుంచి 2 వేల కోట్లకు ఎలా పెరిగిందో బీఆర్ఎస్ వివరించాలని డిమాండ్ చేశారు. ఇంకా 10% పనులు పూర్తయితే 50 వేల ఎకరాలకు నీళ్లు అందుతాయని, మహారాష్ట్రతో సమన్వయం చేసి ప్రాజెక్ట్ పూర్తి చేయాలని కోరారు. అలాగే ఐటీ టవర్, రైల్వే బ్రిడ్జిలు, వెల్ఫేర్ స్కూల్, టూరిజం అభివృద్ధి, ఎయిర్‌పోర్ట్ భూమి వివాదం తదితర సమస్యలను ఒకదాని వెంట ఒకటి లిస్ట్ చేశారు.

"జాగృతి బలోపేతం చేసి ప్రజల సమస్యలు తీర్చేలా పోరాటం చేస్తాం. భవిష్యత్‌లో ఏమి జరుగుతుందో ఇప్పుడే చెప్పలేను... నాలుగు నెలలు ప్రజల మధ్య గడిపిన తర్వాతే నిర్ణయం" అని కవిత వ్యాఖ్యానించారు. జనం బాట ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతుందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కదిలే వరకు జాగృతి వాయిస్ వినిపిస్తూనే ఉంటుందన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నిక కారు x బుల్డోజర్ గా మారింది: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

"విద్యార్థుల భవిష్యత్తు కాపాడలేని ప్రభుత్వం అభివృద్ధి చేస్తానంటే ఎలా నమ్మాలి?" అని ఆయన ప్రశ్నించారు.

ఉద్యోగులు మరియు రిటైర్డ్ సిబ్బందికి న్యాయం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కేటీఆర్ ధ్వజమెత్తారు. కొత్త పీఆర్‌సీ ఇస్తామని, డీఏలు పెంచుతామని చెప్పి ఉద్యోగులను మోసం చేశారని, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు రెండేళ్లుగా ఇవ్వక వేధిస్తున్నారన్నది ఆయన ఆరోపణ. "ఇది ప్రభుత్వం కాదు... రౌడీ దర్బారు" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పేదల ఇళ్లు కూల్చడంలో ప్రభుత్వం వేగంగా వ్యవహరిస్తూ, పెద్దల కేసుల్లో నిశ్శబ్దం పాటించడం అన్యాయమని విమర్శించారు.

బతుకమ్మ చీరలు, క్రిస్మస్ గిఫ్టులు, రంజాన్ తోఫా, కేసీఆర్ కిట్ వంటి ప్రజా పథకాలను నిలిపివేసి, జూబ్లీహిల్స్ అభివృద్ధి చేస్తున్నామంటూ కాంగ్రెస్ అడుగుతున్న ఓట్లు ప్రజలు నమ్మరని కేటీఆర్ ఎద్దేవా చేశారు. మహిళలకు ఫ్రీ బస్ ఇచ్చి పురుషులపై డబుల్ ఛార్జీలు వేస్తున్నారని, గతంలో ఉచితంగా ఇచ్చిన తాగునీటికి ఇప్పుడు బిల్లులు విధిస్తున్నారని అన్నారు. "ఇది పదేళ్ల అభివృద్ధి మరియు రెండేళ్ల అరాచకం మధ్య పోటీ" అని పేర్కొంటూ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతా గోపినాథ్‌కి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.





# నూతన ఎంపీడీవోను సన్మానించిన బంజారా సేవా సంఘం నాయకులు

**పెద్దమందడి,నవంబర్04( తెలంగాణ ముచ్చట్లు):** పెద్దమందడి మండలానికి నూతనంగా నియమితులై బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో పరిణత ను మంగళవారం బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కిషన్ నాయక్, ఉపాధ్యక్షులు గోపాల్ నాయక్, జంపా నాయక్ ,శంకర్ నాయక్, రాజు నాయక్, రమేష్ నాయక్ శంకర్ నాయక్, కిషన్ నాయక్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండల ప్రజా పరిషత్ కు ప్రజలు వారి సొంత పనుల నిమిత్తం, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, నూతన పింఛన్ల కొరకై దరఖాస్తు చేసుకోవడానికి వస్తూ ఉండే వారిని గుర్తించి వారికి త్వరితగతిన నూతన పింఛన్లు అమలు ఆయే విధంగా కృషి చేయాలని, ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ గృహాల రూపకల్పనలో పరిశీలించి ఇందిరమ్మ పథకం ద్వారా వచ్చే నిధులను వెంటనే అర్హులైన ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల ఖాతాలలో జమ చేసే విధంగా మీ వంతు కృషి చేయాలని వారు కోరారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో వనపర్తి బీఆర్ఎస్ నాయకులు

- **మాగంటి సునీతమ్మ గెలుపే లక్ష్యంగా ప్రచారం**
- **జిల్లా బిఆర్ఎస్ నాయకులు పానుగంటి సురేష్ కుమార్**

**వనపర్తి,నవంబర్04(తెలంగాణ ముచ్చట్లు):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు వనపర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు ఇంటింటికి తిరిగి, స్థానికులందరికి మాగంటి సునీతమ్మకు ఓటు వేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. స్థానిక జనసమూహంలో మాగంటి కుటుంబం పట్ల ఉన్న అభిమానం, ఉత్సాహంతో వారు ప్రజలలో అవగాహన కల్పించారు. రెహమత్ నగర్ ప్రాంతంలో నాయకులు మాగంటి సునీతమ్మదే విజయం అని, జూబ్లీహిల్స్ ప్రజలు ముక్త కంఠంతో మద్దతు వ్యక్తం చేస్తున్నారు అని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, పానుగంటి సురేష్ కుమార్, యస్. శ్రావణ్ కుమార్, జహంగీర్, అనుపటి రాము, ఇమ్రాన్, ఎలిశెట్టి వెంకటేష్, ముని కుమార్, అలీమ్, నందిమల్ల సుబ్బు తదితరులు పాల్గొన్నారు.




# నవంబర్ 6న పత్తి కొనుగోలు స్లాట్ బుకింగ్ చేసుకోవద్దు...

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**ఖమ్మం బ్యూరో, నవంబర్ -4, తెలంగాణ ముచ్చట్లు;** నవంబర్ 6న పత్తి కొనుగోలు స్లాట్ బుకింగ్ చేసుకోవద్దని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. కలెక్టరేట్ లో మంగళవారం పత్తి కొనుగోలు పై మార్కెట్ కమిటీ చైర్మన్లు, జిన్నింగ్ మిల్ యాజమాన్యం, సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 242 మంది రైతుల నుంచి 478 మెట్రిక్ టన్నుల పత్తి ఇప్పటి వరకు కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. నాణ్యమైన పత్తి మద్దతు ధరపై కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు మేరకు గురువారం నవంబర్ 6వ తేదీన బంద్ పాటిస్తున్న నేపథ్యంలో రైతులు యాప్ లో నవంబర్ 6వ తేదీన పత్తి అమ్మకం కోసం సిసిఐ కేంద్రాలలో స్లాట్ బుకింగ్ చేసుకోవద్దని, అదే విధంగా ఖమ్మం, ఏన్కూరు మార్కెట్ యార్డులకు పత్తి తీసుకొని రావద్దని రైతులను కోరారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహరావు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బి. గంగారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ లు, కాటన్ అసోసియేషన్ ప్రతినిధులు, సీసీఐ ప్రతినిధులు, వ్యవసాయ శాఖ ఏడిఏ వాసవి రాణి, ఆరెంపుల జి.ఆర్.ఆర్. కాటన్ ఇండస్ట్రీస్ గోదవర్తి శ్రీనివాస్, తిరుమలాయ పాలెం శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ మిల్ కృష్ణమూర్తి, తల్లాడ స్టేబుల్ రిచ్ కాటన్ ఇండస్ట్రీస్ దర్గయ్య, మధిర మంజిత్ కాటన్ ప్రైవేట్ లిమిటెడ్ రాందేవ్ శర్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్





**పెద్దమందడి,నవంబర్04( తెలంగాణ ముచ్చట్లు):** పెద్దమందడి మండలంలోని వెలటూర్, చిలుకటోనీ పల్లి, అల్వాల, పెద్దమందడి, మంగంపల్లి,గట్ల ఖానాపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను మంగళవారం వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను ప్రభుత్వ నిర్ధారిత మద్దతు ధరకు విక్రయించుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద తూకం, చెల్లింపు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి ,మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్,మాజీ జెడ్పీటీసీ వెంకటస్వామి,మాజీ వైస్ ఎంపీపీ శాఖ వెంకటయ్య,గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్, మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మల్లక్ కృష్ణయ్య, వడ్డే శేఖర్, మల్లికార్జున్, చందు రెడ్డి, తిమ్మా రెడ్డి, ఆంజనేయులు గౌడ్, డీలర్ శ్రీనివాసులు, ఏపిఎం సక్కుర్ నాయక్, అధ్యక్షురాలు నందిని,వడ్డే లక్ష్మి ,కావాలి ఇందిరా, దిండు అనిత, లక్ష్మి. గోరిబేగం, ఐకెపి సిబ్బంది మంజుల రైతులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ రామారావు హత్యపై సిపిఎం ఆగ్రహం.!







**సమగ్ర విచారణ చేయాలని డిమాండ్**

**సత్తుపల్లి, నవంబర్ 4 (తెలంగాణ ముచ్చట్లు):** కామ్రేడ్ సామినేని రామారావు హత్య సంఘటనపై పూర్తి స్థాయి పారదర్శక విచారణ జరిపి, నిజమైన దోషులను అరెస్ట్ చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం సిపిఎం పట్టణ కమిటీ, మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. పట్టణ పాతసెంటర్ నుండి బస్టాండ్ చౌరస్తా వరకు నినాదాలతో ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు మోరంపూడి పాండురంగారావు మాట్లాడారు. ఇటీవల జరిగిన రామారావు హత్యలో కొందరు కాంగ్రెస్ నేతల మద్దతు ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయని వారు అన్నారు. హత్యలో ప్రమేయం ఉన్న వారిని, అలాగే కుట్ర పన్నిన వారిని పోలీసులు వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకూడదు. నిష్పక్షపాతంగా విచారణ చేసి దోషులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి అని వారు చెప్పారు. ప్రజా పాలన అని చెబుతున్న మంత్రి భట్టి విక్రమార్క ఈ కేసుపై స్పష్టమైన వైఖరి ప్రకటించి, విచారణ వేగవంతం చేసేందుకు పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.
నేటి కాంగ్రెస్ పాలనలో ప్రత్యర్థులపై రాజకీయంగా దాడులు పెరగడం ఆందోళనకరమని, కమ్యూనిస్టులు చూడచూడలా ఉండబోమని సిపిఎం నాయకులు హెచ్చరించారు.
నిరసనలో సిపిఎం పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు, మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, రావుల రాజబాబు, బుచ్చయ్య, చావా రమేష్, ఎస్కె వలి, భాస్కర్, జిలాని, సైదా, రాము, కావూరి వెంకటేశ్వరరావు, కోటయ్య, అర్జున్, భాష, మీరాజ్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమందడిలో బాలల పరిరక్షణపై అవగాహన సమావేశం





**పెద్దమందడి,నవంబర్04(తెలంగాణ ముచ్చట్లు):** పెద్దమందడి మండలం ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో మండల బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లాలోని బాలల హక్కుల రక్షణ, సంక్షేమంపై పనిచేస్తున్న అధికారులు, వివిధ విభాగాల సిబ్బంది హాజరయ్యారు. సభలో ఎంపీడీవో పరిణత ప్రసంగిస్తూ.. బాల్య వివాహ నిరోధక చట్టం - 2006, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పాఠశాలల్లో డ్రాప్ అవుట్స్ తగ్గించాల్సిన అవసరం, మరియు సంక్షోభంలో ఉన్న పిల్లలకు బాల రక్ష భవన్ అందిస్తున్న సేవలు గురించి వివరించారు. అలాగే అత్యవసర సమయాల్లో సహాయం కోసం వినియోగించాల్సిన ఫోన్ నంబర్లు 100, 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్) మరియు 112 గురించి అవగాహన కల్పించారు. సభలో అధికారులు పేర్కొన్నారు, పిల్లల రక్షణలో సమాజంలోని ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో కీలకమని. ఈ సమావేశం ద్వారా బాలల హక్కుల పరిరక్షణ పట్ల అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యం అని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో పాండు నాయక్, ఎంఈఓ మంజులత, ఎంపీడీవో కార్యాలయ సూపరింటెంట్ మోహన్ రాజా, మెడికల్ ఆఫీసర్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పి. సుధా, నాగరాణి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి నరేష్, బాలరాజు, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ 42% రిజర్వేషన్ల సాధనకై OUలో రిలే నిరాహార దీక్షలు

**హైదరాబాద్, నవంబర్ 4 :**

బీసీ 42 శాతం రిజర్వేషన్ల సాధనకై ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ముందు OU JAC ఫౌండర్ & చైర్మన్ డా. జంపాల రాజేష్ గారి ఆధ్వర్యంలో నవంబర్ 4 నుండి 8 వరకు రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. దీక్షలో భాగంగా ఈరోజు కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొలిపాక సతీష్ నాయి పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.
ఇక బ్రాహ్మణ విద్యార్థి సంఘం అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు వెంకట్, తిమ్మనగరం సతీష్, మురహరి వర్కింగ్ ప్రెసిడెంట్ జంపాల రాంబాబు, కోడెపాక కుమారస్వామి, కొత్తపల్లి రవి, విజయగిరి సమ్మయ్య, వి. బాలరాజు, కంది సూర్యనారాయణ, గద్వాల్ బాలరాజు, డి. చక్రవర్తి, సుధాకర్, మురహరి శ్రీధర్, రాకేష్, చేర్యాల నర్సింగ్ అంబర్పేట శ్రీకాంత్ తదితరులు పాల్గొని దీక్షను విజయవంతం చేశారు. దీక్షలో పాల్గొన్న నాయకులు బీసీ వర్గాల హక్కుల సాధనలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# మర్లపాడు పల్లె దవాఖానలో పారిశుద్ధ్య లోపం..!





- రోగులు, గ్రామస్థులకు ఇబ్బంది.
- పట్టించుకోని అధికారులు.

**సత్తుపల్లి, నవంబర్ 4 (తెలంగాణ ముచ్చట్లు)** : వేంసూరు మండలం, మర్లపాడు గ్రామంలోని పల్లె దవాఖాన-ఆయుష్మాన్ ఆరోగ్యమందిరం పరిసరాలలో పారిశుద్ధ్య లోపం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. హాస్పిటల్ చుట్టుపక్కల చెత్త పేరుకుపోవడం, మురుగు నీరు నిల్వ ఉండటం, దుర్వాసన వాసన వ్యాపించడంతో రోగులు, గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రహదారి నుండి హాస్పిటల్ లోపలికి వెళ్లే మార్గం కూడా ఇబ్బందికరంగా మారింది. నిల్వ నీరు, చెత్తతో నిండిపోవడంతో రోగులు, గర్భిణీలు, వృద్ధులు నడవడం కూడా కష్టమవుతోంది. అత్యవసరంగా చికిత్స కోసం వచ్చేవారికి ఇది మరింతసమస్యగా మారిందని ప్రజలు అంటున్నారు.

ఇక శానిటేషన్ కార్మికులు సమయానికి శుభ్రత పనులు చేపట్టకపోవడం, పంచాయతీ మరియు ఆరోగ్య శాఖ అధికారులు పర్యవేక్షణ లేకపోవడం కారణమని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పల్లె దవాఖాన ప్రధానంగా గ్రామీణ ప్రజలకు శుభ్రమైన మరియు అందుబాటు వైద్యసేవలు అందించాలన్న ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసినప్పటికీ, ప్రస్తుత పరిస్థితులు ఆ లక్ష్యాన్ని అసలు సాధించనివ్వడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తక్షణమే పరిశుభ్రత చర్యలు తీసుకోవాలని దవాఖాన పరిసరాలను శుభ్రపరచడం, మురికినీటి కాల్వల సమస్య పరిష్కరించడం, నిత్య శానిటేషన్ పర్యవేక్షణ చేపట్టాలని ప్రజలు పంచాయతీ కార్యదర్శి, ఆరోగ్య శాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సునీతమ్మ గెలుపుతోనే మాగంటి గోపీనాథ్‌కి నిజమైన నివాళులు





- మాజీ ఎంపీ నామ
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు

**ఖమ్మం బ్యూరో, నవంబర్ 4, తెలంగాణ ముచ్చట్లు;** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో వెంగళరావు డివిజన్ ఎన్నికల ఇన్చార్జి ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తో కలిసి బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు విస్తృతంగా పర్యటించారు. అందరికీ ఆత్మీయుడిగా మెలుగుతూ సేవలందించిన స్వర్గీయ మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతమ్మ విజయాన్ని ఆకాంక్షిస్తూ వెంగళరావు డివిజన్‌లో ప్రచారం నిర్వహించారు. "సునీతమ్మ గెలుపుతోనే మాగంటి గోపీనాథ్ కి నిజమైన నివాళులు," అని నామ అన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా వెంగళరావు డివిజన్ కార్పొరేటర్ దేదీప్య రావు కార్యాలయంలో మాజీ ఎంపీ నామ, ఎంఎల్సీ తాతా మధుసూదన్, ఎమ్మెల్యే డా. సంజయ్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఉప ఎన్నికల ప్రచార వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్‌కు మద్దతు కూడగడుతూ పలువరు ప్రముఖులను కలిశారు. గోపీనాథ్ ప్రజల మధ్య కలిసిపోయి పనిచేసిన నాయకుడని, ఆయన సేవా విలువలను సునీతమ్మ ముందుకు తీసుకెళ్తున్నందుకు ప్రజలు ఆశీర్వాదాలు అందించాలని నామ కోరారు. బిఆర్ఎస్ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుపొందేలా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం మరింత ముమ్మరం చేయాలని సూచించారు. ఈ ఉప ఎన్నికలో ప్రజలు బిఆర్ఎస్ వైపే ఉందని, సునీతమ్మ గెలుపు తథ్యమని నామ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నేతలు తాళ్లూరి జీవన్ కుమార్, బెల్లం వేణుగోపాల్, వెంగళరావు డివిజన్ సొసైటీ మాజీ అధ్యక్షులు కేతినేని రామారావు, మంచిరెడ్డి బంటి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేప పిల్లల విడుదలకు పక్కా కార్యాచరణ అమలు....





- ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీజ

**ఖమ్మం బ్యూరో, నవంబర్ -4, తెలంగాణ ముచ్చట్లు;** నీటి వనరుల్లో చేప పిల్లల విడుదలకు పక్కా కార్యాచరణ అమలు చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లో మంగళవారం చేప పిల్లల పంపిణీపై మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఇంచార్జ్ కలెక్టర్, సంబంధిత మండల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ చేప పిల్లల పంపిణీకి సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తూ.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. ప్రతి మండలంలో ఉన్న నీటి వనరులలో చేప పిల్లల పంపిణీ విడుదల పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు. కాలుష్యం అధికంగా ఉన్న నీటి వనరులలో, వరద అధికంగా వస్తూ ఓవర్ ఫ్లో అవుతున్న నీటి వనరులలో చేప పిల్లలను వెంటనే విడుదల చేయవద్దని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 882 చెరువులలో ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. 35 40 ఎం.ఎం., 80100 ఎం.ఎం. సైజ్ చేప పిల్లలు నీటి వనరుల ఆధారంగా విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. ఎంపిడిఓ, ఇరిగేషన్ ఏఈ, మండల వ్యవసాయ అధికారి, ఫిషరిస్ కో ఆపరేటివ్, ఆపరేటివ్ సోసైటీ అధ్యక్షులు, మత్స్యకార సంఘాల సభ్యులతో మండల స్థాయి కమిటీలు, పంచాయతీ కార్యదర్శి, ఏ.ఈ.ఓ, ఫిషరీస్ కో ఆపరేటివ్ సభ్యులతో గ్రామ కమిటీలను గురువారం నాటికి ఏర్పాటు చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ప్రతి మండలంలో ఉన్న నీటి వనరులలో వేసే చేప పిల్లల పంపిణీ వివరాలు టీమత్స్య యాప్ లో నమోదు చేయాలని అన్నారు. నీటి వనరుల్లో నిర్దిష్ట సంఖ్య, సైజ్ లో చేప పిల్లలు విడుదల చేసేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. 35 40 ఎం.ఎం. చేప పిల్లల ప్యాకేట్స్ మండలానికి వస్తాయని, వాటిని ర్యాండెంగా క్రాస్ చెక్ చేసి నిర్దిష్ట సంఖ్యలో చేప పిల్లలు ఉన్నాయా లేదా ధృవీకరించుకోవాలని అన్నారు. ప్యాకెట్ లో ఆక్సిజన్ సరిగ్గా ఉండేలా చూడాలని అన్నారు. నీటి వనరుల్లో చేపలు విడుదల చేసే సమయంలో కమిటీ సభ్యులు, మత్స్యకారులు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు.

మత్స్యకార కో ఆపరేటివ్ సోసైటీ సభ్యులతో చర్చించి చేప పిల్లలు విడుదల షెడ్యూల్ తయారు చేసుకొని 15 రోజులలో చేప పిల్లల విడుదల పూర్తి అయ్యేలా చూడాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోజూ చేప పిల్లల విడుదలకు సంబంధించి నివేదిక రూపొందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి శివ ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, వ్యవసాయ శాఖ ఏడిఏలు, నీటి పారుదల శాఖ అధికారులు, ఎంపీడీఓ లు, మత్స్య శాఖ ఫీల్డ్ అసిస్టెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల,కార్మికుల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు మెట్టు శ్రీధర్

**పటాన్ చెరు,నవంబర్04 (తెలంగాణ ముచ్చట్లు):** వరుసగా జరుగుతున్న ప్రమాదాల కారణంగా ప్రజలు ప్రాణాలు కోల్పోవడంలో ప్రభుత్వ అసమర్థత, అధికారుల నిర్లక్ష్యం ప్రధాన కారణమని ఉమ్మడి మెదక్ జిల్లా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు మెట్టు శ్రీధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మిర్జాగూడ వద్ద చోటుచేసుకున్న బస్సు ప్రమాద ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఆయన మాట్లాడుతూ, "మైనింగ్ వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడుతో వాహనాలు నడపడం, నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాలపై చర్యలు తీసుకోకపోవడం వల్లే ప్రమాదాలు పెరుగుతున్నాయి," అన్నారు. పటాన్ చెరు పరిధిలోని లక్డారం గ్రామంలో అధిక లోడు ఉన్న టిప్పర్ల కారణంగా ఇప్పటికే అనేకమంది ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. జాతీయ రహదారి 65పై తరచూ జరిగే ప్రమాదాలకు కూడా ఈ ఓవర్‌లోడ్ వాహనాలే కారణమని తెలిపారు. ఇటీవల జరిగిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదం మరువకముందే మరో దుర్ఘటన జరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. కంపెనీలలో కూడా ప్రమాదాల కారణంగా అనేకమంది కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేసిన శ్రీధర్, "ప్రభుత్వం తక్షణమే కార్మికులు, ప్రయాణికుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రమాదాలు జరిగిన తర్వాత మాత్రమే తనిఖీలు చేసే అధికారుల నిర్లక్ష్యం ఆపాలి," అని డిమాండ్ చేశారు.

# పీడీఎస్‌యూ రాష్ట్ర 23వ మహాసభల లోగో ఆవిష్కరణ




- డిసెంబర్ 10, 11, 12 తేదీల్లో జరగనున్న మహాసభలు
- జయప్రదం చేయాలని నాయకుల పిలుపు

**వరంగల్,నవంబర్04(తెలంగాణ ముచ్చట్లు):** రానున్న డిసెంబర్ 10, 11, 12 తేదీల్లో జరగనున్న ప్రజా ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర 23వ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ, గ్రేటర్ వరంగల్ పాత్రికేయ భవనంలో మహాసభల లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షురాలు ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే, ప్రధాన కార్యదర్శి మైసా శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చారిత్రాత్మక పోరాటాల పునాదిగా నిలిచిన వరంగల్ జిల్లాలో విద్యార్థి మహాసభలు జరగడం గర్వకారణమని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల విద్య పేదలకు మరింత దూరమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన ఏడు దశాబ్దాలు గడిచినా విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు సామాన్యులకు అందకుండా పాలకులు కార్పొరేటు ధోరణులను అనుసరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ కూలిపోతుందన్నది పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల మూసివేతల ద్వారా స్పష్టమైందని వ్యాఖ్యానించారు.

నూతన జాతీయ విద్యా విధానం 2020 ద్వారా విద్యను పూర్తిగా ప్రైవేటు రంగం ఆధీనంలోకి తీసుకెళ్లే కుట్ర కొనసాగుతోందన్నారు. దీంతో పేద విద్యార్థులు అధిక రుసుములు భరించలేక ఉన్నత విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. పాఠ్యాంశాల్లో మూఢనమ్మకాలు, మతాధారిత భావజాలం చొప్పించడం ద్వారా విద్యార్థుల ఆలోచనా స్వేచ్ఛను అణగదొక్కే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. ఎన్సీఈఆర్టీ పుస్తకాల నుంచి గాంధీ హత్యకారుడు గాడ్సే వివరాలను తొలగించడం చరిత్ర వక్రీకరణలో భాగమని అన్నారు.

ప్రపంచవ్యాప్తంగా విద్యార్థులు విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు సాగిస్తున్నారని, ఆ స్ఫూర్తితో దేశంలోని విద్యార్థి సమాజం ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం వచ్చిందని పిలుపునిచ్చారు. జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, రంగవల్లి కోలాశంకర్, దుస్సా చేరాలు వంటి అమరవీరుల త్యాగ స్ఫూర్తితో పీడీఎస్‌యూ సంస్థ విద్యార్థి ఉద్యమాన్ని బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు గడుస్తున్నా విద్యార్థుల సమస్యలు పరిష్కారం కాలేదని, ఫీజు తిరిగి చెల్లింపులు, విద్యార్థి వేతనాలు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని విమర్శించారు. పాలకులు మారినా విధానాలు మారలేదని, విద్యార్థులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 10న కళాశాల ప్రాంగణంలో బహిరంగ సభ, 11, 12 తేదీల్లో అభినవ కార్యక్రమాల మందిరంలో జరిగే ప్రతినిధుల సమావేశాలను విజయవంతం చేయాలని విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులను కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జాతీయ నాయకుడు మహేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోనగిరి మధు, డాక్టర్ రాజేష్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గుర్రం అజయ్, ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్, నూతన ప్రజాస్వామ్య ఉద్యమం ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, మాజీ విద్యార్థి నాయకులు బాలరాజు, బండి కోటేశ్వర్, అనిల్ రాజేష్, ప్రకాష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణ కాలనీలో కొత్త వైన్‌షాప్‌కి ప్రజల తీవ్ర వ్యతిరేకం



## మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కొకుట్ల చంద్రారెడ్డి ఫిర్యాదు

**నాగారం, నవంబర్ , నవంబర్ 4 (తెలంగాణ ముచ్చట్లు):** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీ వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న వైన్‌షాప్‌పై స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కొకుట్ల చంద్రారెడ్డి తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్‌కు ఫిర్యాదు సమర్పించారు.

సుమారు 400 కుటుంబాలు నివసిస్తున్న ఈ కాలనీ పక్కనే కృష్ణవేణి టాలెంట్ స్కూల్, క్రాంతి చిల్డ్రన్స్ హాస్పిటల్, బస్టాండ్, శుక్రవారం మార్కెట్ వంటి ముఖ్యమైన ప్రజా ప్రాంతాలు ఉండగా, ప్రజలు, ముఖ్యంగా మహిళలు మరియు విద్యార్థులు ప్రయాణించే ప్రధాన రహదారిపై వైన్ షాప్ ఏర్పాటు చేయడం ప్రజల భద్రతకు ముప్పుగా మారుతుందని ఆయన తెలిపారు. అంతే కాకుండా నందమూరి తారకారామారావు , దొడ్డి కొమరయ్య విగ్రహాలు ఉన్న గౌరవనీయమైన స్థలానికి సమీపంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడం సముచితం కాదని పేర్కొన్నారు. ఇప్పటికే మున్సిపాలిటీ మరియు మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు కూడా ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం జరుగుతుండటంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజల సంక్షేమం కోసం ఈ ప్రతిపాదిత వైన్‌షాప్‌ను వెంటనే రద్దు చేసి స్థానిక ప్రజలకు న్యాయం చేయాలని ఎక్సైజ్ శాఖను చంద్రారెడ్డి కోరారు. స్థానిక కాలనీలవాసులు కూడా ఈ కదలికకు మద్దతు తెలుపుతూ త్వరితగతిన స్పందించాలని అధికారులను కోరుతున్నారు.




# జానపద ఉత్సవాల పోస్టర్, బ్రోచర్ ఆవిష్కరణ

- **ప్రజానాట్యమండలి తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభలకు శుభారంభం**

**మల్కాజ్గిరి, నవంబర్ (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే జానపద కళారూపాల పరిరక్షణ, ప్రాచుర్యం లక్ష్యంగా ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో జరగనున్న జానపద ఉత్సవాల పోస్టర్, బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం ఉదయం ఘనంగా జరిగింది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవనంలోని ప్రెస్ క్లబ్‌లో ఉదయం 10 గంటలకు జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ కళాకారులు, ప్రజాసంఘాల నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూట్యూబర్ జ్వాలా శివ, ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు లక్ష్మణ్, సీనియర్ న్యాయవాది అడ్వకేట్ రవి ముఖ్య అతిథులుగా హాజరై పోస్టర్, బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

తెలంగాణ జానపద కళలకు ప్రత్యేకత - వక్తలు

ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ నేతలు ఇలా పేర్కొన్నారు: "తెలంగాణ మట్టిలో ప్రతిధ్వనించే జానపద కళలకు ఘన చరిత్ర ఉంది. గూడెం నుండి గిరిజన తండాల వరకు, డప్పు నుండి ఊరుమాసి పాటల వరకు ఈ నేలైనది. ఆ కళలను ప్రోత్సహిస్తూ ప్రజానాట్యమండలి చేపట్టే ఈ జానపద ఉత్సవాలు తెలంగాణ సంస్కృతిని మరోసారి ప్రపంచానికి పరిచయం చేస్తాయి" అని తెలిపారు. ప్రజానాట్యమండలి అంటే కళను కేవలం వినోదం కోసం కాకుండా ప్రజల సమస్యలను ప్రతిబింబించే సాధనంగా వినియోగించడం అని వక్తలు అన్నారు.

ప్రజానాట్యమండలి - ప్రజల గొంతుక

"కళ ప్రజల కోసమే. చరిత్రలో ఎన్నో ఉద్యమాలు, పోరాటాలకు ప్రజానాట్యమండలి కళాకారులు తమ స్వరం, శ్రమను అర్పించారు. పాట, నాటకం, నృత్యరూపకాల ద్వారా పీడితుల సమస్యలను ప్రస్తావించారు. కార్మికుల నుండి కూలీల వరకు, రైతుల నుండి విద్యార్థుల వరకు అన్ని వర్గాల కోసం సమాన న్యాయం కోసం పోరాటం కొనసాగిస్తున్నారు" అని తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొండూరి భాస్కర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని కొత్త ఆవిష్కరణాత్మక కార్యక్రమాలు, ఆధునిక రూపాంతరాలతో ప్రజానాట్యమండలి ముందుకు సాగేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

సాంస్కృతిక రంగానికి ప్రోత్సాహం - ప్రజా భాగస్వామ్యం అవసరం

కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ, జానపద కళారూపాలను గ్రామాల నుండి పట్టణాలకు, దేశం నుండి విదేశాలకు తీసుకెళ్లే దిశగా ఈ ఉత్సవాలు దోహదపడతాయని పేర్కొన్నారు. కళాకారులకు ఆర్థిక, సామాజిక ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు.

"జానపద కళలు మన జీవన ప్రతిబింబం. వాటిని కాపాడుకోవడం పౌరుల బాధ్యత" అని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు. రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లెల రాము, టీవైఎఫ్ఐ జిల్లా నాయకులు శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘ నాయకులు, వివిధ సాంస్కృతిక సంస్థ ప్రతినిధులు, యువత పాల్గొన్నారు.

# మురవత్ కిషన్ పార్థివదేహానికి డాక్టర్ రాజయ్య నివాళి



**వేలేరు, నవంబర్ 04 (తెలంగాణ ముచ్చట్లు):** వేలేరు మండలం కమ్మరిపేట గ్రామానికి చెందిన హోమ్ గార్డ్ మురవత్ కిషన్ మరణం పట్ల తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం కమ్మరిపేట గ్రామానికి చేరుకున్న ఆయన, కిషన్ పార్థివదేహాన్ని సందర్శించి పుష్పగుచ్ఛం అర్పించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అంతిమ యాత్రలో కూడా పాల్గొని పాడే మోశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




# మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

**గంటె ఉపేందర్ యాదవ్, బీజేపీ మండల అధ్యక్షులు**

**వేలేరు, నవంబర్ 04 (తెలంగాణ ముచ్చట్లు):** చిల్పూర్ మండలంలో మొంథా తుఫాన్ కారణంగా పంటలు దెబ్బతిన్న నేపథ్యంలో, రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ చిల్పూర్ బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించింది. బీజేపీ జనగాం జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ ఆదేశాల మేరకు, మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి బృందం చిల్పూర్ ఎంఆర్వో విజయ్ కుమార్‌ను కలిసింది. రైతుల సమస్యలపై వినతిపత్రం అందజేసిన అనంతరం, ఉపేందర్ యాదవ్ మాట్లాడుతూ...మొంథా తుఫాన్ కారణంగా మండలంలోని అనేక గ్రామాల్లో వరి, మొక్కజొన్న, పత్తి, కూరగాయ పంటలు తీవ్రమైన నష్టం చవిచూశాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, పూర్తి స్థాయి సర్వే నిర్వహించి, నష్టపోయిన రైతులకు ఎకరానికి 50 వేల రూపాయల నష్టపరిహారం అందించాలనే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా మీడియా కన్వీనర్ కాదుగాయ రమేష్, చిల్పూర్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు పిట్టల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి వెలిశాల శ్రీనివాస్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కందుకూరు రజినీ కాంత్, నాయకులు సాదం రామరాజు యాదవ్, ముక్కెర రమేష్ యాదవ్, దోరం శ్రీనివాస్ యాదవ్, కట్ల అనిల్ కుమార్ ముదిరాజ్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు





**కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్**

**చిలుకనగర్, నవంబర్ 04 (తెలంగాణ ముచ్చట్లు):** చిలుకనగర్ డివిజన్ బీరప్పగడ్డ ప్రాంతంలో రూ.23 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యులు బన్నాల గీతాప్రవీణ ముదిరాజ్ సోమవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ప్రజలు సౌకర్యవంతంగా ప్రయాణించేందుకు డివిజన్‌లో దశలవారీగా సీసీ రోడ్డు పనులు చేపట్టాం. ఇప్పటివరకు 85 శాతం పనులు పూర్తి అయ్యాయి. మిగిలిన పనులను సీవరేజ్ పైప్‌లైన్ పనులు ముగిసిన వెంటనే పూర్తిడి చేస్తాం" అన్నారు. నాణ్యతపై ఎలాంటి రాజీ లేదని స్పష్టం చేసిన గీతా ప్రవీణ, "సీసీ రోడ్ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి. నిబంధనలు ఉల్లంఘించిన కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడం" లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి.ఇ వెన్నెల్ గౌడ్, ఏ.ఇ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, నాయకులు ఎద్దుల కొండల రెడ్డి, కొకొండ జగన్, మార్కా శీను, గణేష్, ఇంద్రసేనారెడ్డి, సత్యనారాయణ, శ్యామ్, బంటి, స్థానిక బస్తీవాసులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక గుర్తింపు గౌరవం ఉండాలి





- **నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్**
- **నాయి బ్రాహ్మణుల ప్రతి షాపుకి రేట్ల పట్టిక, ఐడి కార్డులు పంపిణీ**

**ఖమ్మం బ్యూరో, నవంబర్ 4, తెలంగాణ ముచ్చట్లు;** తరతరాలుగా సమాజ సేవే లక్ష్యంగా కులవృత్తిని నమ్ముకుని పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక గుర్తింపు గౌరవం ఉండాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్ అన్నారు. ఖమ్మం నగరంతో పాటు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయి బ్రాహ్మణులకు తన సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన ఐడి కార్డులతో పాటు రేట్ల పట్టికను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ మాట్లాడుతూ.. నాయి బ్రాహ్మణులు తమ కులవృత్తిని కాపాడుకుంటూ సమాజంలో గౌరవంగా ఉండేందుకు ఐకమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనాదిగా వస్తున్న కులవృత్తిని సమాజ సేవలో భాగంగా జీవనోపాధి కొరకు మాత్రమే నాయి బ్రాహ్మణులు పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. కానీ ఆర్థిక సంపాదనే ధ్యేయంగా కొన్ని కార్పొరేట్ శక్తులు నాయి బ్రాహ్మణుల చేతుల్లో ఉన్నటువంటి కుల వృత్తులను కొల్లగొట్టి, వ్యాపారం ఎవరైనా ఎక్కడైనా చేయవచ్చు అనే కుటిల బుద్ధితో వ్యాపారాలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాయని వాటన్నింటినీ ఎదుర్కోవటానికి నాయి బ్రాహ్మణులు సిద్ధంగా ఉండాలని గుర్తు చేశారు. కార్పోరేట్ శక్తులు చేసేది వ్యాపార దృక్పథమే కానీ సమాజానికి మేలు చేసేదిగా ఉండదని, ప్రజలు కూడా గమనించాలని పేర్కొన్నారు. నాయి బ్రాహ్మణులు ప్రతి కార్యాన్ని కూడా స్వయాన ఇంటికి వెళ్లి సేవలు అందిస్తారని అందుకే నాయి బ్రాహ్మణులకు సమాజంలో గుర్తింపు, గౌరవం ఉంటుందని తెలియజేశారు. అనంతరం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లో ఉన్న నాయి బ్రాహ్మణ సోదరులందరికీ షాపు షాపుకి రేట్ల పట్టిక, షాపులలో పనిచేసే వారికి యలమందల జగదీష్ తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన సంఘ ఐడీ కార్డ్స్ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు యలమందల జగదీష్‌ను సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నంద్యాల నరసింహారావు, నగర ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు, సంఘ సభ్యులు, నగర ఉపాధ్యక్షులు శ్రీరాముల విజయ్, నగర సహాయ కార్యదర్శి సురభి సందీప్, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి, వరంగల్ క్రాస్ రోడ్డు అధ్యక్షులు మాదాపూర్ సైదులు, ప్రధాన కార్యదర్శి శ్రీరాముల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా 116 గురు ఉపాధ్యాయులకు "జాతీయ ఉపాధ్యాయ అవార్డు–2025"






**డాక్టర్ రాధాకృష్ణన్ టీచర్స్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ఆధ్వర్యంలో ఘన సత్కారం**

**సికింద్రాబాద్, నవంబర్ 4 (తెలంగాణ ముచ్చట్లు):** విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన ఉపాధ్యాయులను గౌరవించేందుకు డాక్టర్ రాధాకృష్ణన్ టీచర్స్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'నేషనల్ ఎడ్యుకేటర్స్ అవార్డ్స్ - 2025' కార్యక్రమం సికింద్రాబాద్‌లోని కేంద్ర హిందీ శిక్షణ సంస్థలో భవ్యంగా జరిగింది. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3.40 గంటల వరకు కొనసాగిన ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 116 మంది ఉపాధ్యాయులకు పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డా. రాధాకృష్ణన్ టీచర్స్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ అధ్యక్షులు డా. అజిత్ కుమార్ చౌహాన్ మాట్లాడుతూ, "ఉపాధ్యాయుల అంకితభావం, విద్యారంగంలో వారు సృష్టిస్తున్న కొత్త ప్రమాణాలను గుర్తించి ఈ అవార్డులు అందిస్తున్నాం. ఉపాధ్యాయుల సేవలు భవిష్యత్ తరాలను నిర్మించే శక్తి" అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ బబితా చక్కిలంను, రాష్ట్ర కోఆర్డినేటర్లను కూడా సన్మానించారు. ఆర్‌కేటీఎస్‌హెచ్‌జీ డైరెక్టర్ భోలా సింగ్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల అనుభవాలు, ఆవిష్కరణలను పంచుకోవడానికి ఈ వేదిక సహాయపడుతుందని తెలిపారు. 'ఉపాధ్యాయుల ఐక్యత - భవిష్యత్తు బలంగా' అనే లక్ష్యంతో సంస్థ ముందుకు సాగుతోందని చెప్పారు. కార్యక్రమానికి విద్యావేత్త డా. సురభి దత్ ప్రధాన అతిథిగా, డా. రాజీవ్ సింగ్ ప్రత్యేక అతిథిగా హాజరై పురస్కార గ్రహీతలను అభినందించారు. కార్యక్రమంలో ట్రెజరర్ ప్రమోద్ పాల్, ప్రోగ్రామ్ మేనేజర్ సంతోష్ మానే, జాతీయ ప్రతినిధి డా. ఇంద్రజీత్ సింగ్, పి.ఆర్.ఓ ధనంజయ్ సింగ్ కుశ్వాహా, సలహాదారు గంగా పచౌరీ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని గీతాంజలి వశిష్ట సమన్వయం చేయగా, నిర్వహణ బాధ్యతలను స్టేట్ కోఆర్డినేటర్ డా. బసంతి నిర్వర్తించారు. సంస్థ తరపున ఉపాధ్యాయులు అధికారిక వెబ్‌సైట్ www.rktshgindia.orgలో ఉచిత రిజిస్ట్రేషన్ చేసుకుని జాతీయ ఉపాధ్యాయ సమూహంలో సభ్యులవ్వాలని పిలుపునిచ్చారు.

# లక్ష్మణ్ నాయక్ నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం

**వేలేరు, నవంబర్ 04 (తెలంగాణ ముచ్చట్లు):** వేలేరు మండలకేంద్రంలో మురవత్ లక్ష్మణ్ నాయక్ నివాసంలో నూతన గృహప్రవేశ వేడుక మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై లక్ష్మణ్ నాయక్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరి జీవితంలో గృహప్రవేశం ఒక ప్రత్యేకమైన ఆనంద క్షణమని పేర్కొన్నారు. ప్రజల సౌభాగ్య సంతోషాల కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తోందన్నారు.

ఈ వేడుకలో కత్తి సంపత్, బిల్లా యాదగిరి, పెద్ది నగేష్, జల్తారి శ్రీనివాస్, మల్లికార్జున్, సద్దాం హుస్సేన్, మంతపురి రాజు మరియు కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# చేవెళ్ల–మీర్జాగూడ బస్సు ప్రమాదం దురదృష్టకరం

- **గట్ల ఖానాపూర్ కాంగ్రెస్ నాయకుడు ఎండి ఇమ్రాన్**



**పెద్దమందడి,నవంబర్04(తెలంగాణ ముచ్చట్లు):** చేవెళ్ల-మీర్జాగూడ బస్సు ప్రమాదం దురదృష్టకరమని పెద్దమందడి మండలం గట్ల ఖానాపూర్ కాంగ్రెస్ యువ నాయకుడు ఎండి ఇమ్రాన్ మంగళవారం ఒక ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 21 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని, మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, గాయపడిన క్షతగాత్రులకు తక్షణం మెరుగైన వైద్యం అందించాలని ఆయన తెలిపారు.

ప్రయాణికుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. రోడ్డు సురక్షా మార్గదర్శకాలను పటిష్టం చేయాలని, ప్రాణాలు కోల్పోయినవారికి సహాయం మరియు గాయపడిన వారికి వైద్యసేవలు అందించడంలో తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని సూచించారు.



# ప్రైవేట్ పాఠశాలలు ఆర్టిఐ పరిధిలోకి రావు

- **వేధింపులు మానుకోవాలని విజ్ఞప్తి**
- **హైకోర్టు తీర్పును గుర్తుచేసిన ప్రైవేట్ పాఠశాలల సంఘం**

**ఎల్కతుర్తి,నవంబర్04(తెలంగాణ ముచ్చట్లు):** హనుమకొండ జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండల ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు మండల విద్యాధికారికి వినతిపత్రం సమర్పించారు. ఆర్టిఐ చట్టం పేరుతో పాఠశాలలను వేధించడం తగదని, ప్రైవేట్ విద్యాసంస్థలు ఆర్టిఐ చట్ట పరిధిలోకి రావని హైకోర్టు ఇప్పటికే స్పష్టమైన తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు.ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండల ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షుడు నడిపెల్లి సుధీర్ కుమార్ మాట్లాడుతూ, "ప్రైవేట్ పాఠశాలలు లాభాపేక్ష లేకుండా గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాయి. మౌలిక సదుపాయాలు, అర్హత కలిగిన ఉపాధ్యాయులు, విద్యార్థుల భద్రత వంటి అంశాలను ప్రభుత్వ నియమావళి ప్రకారం అమలు చేస్తున్నాం," అని తెలిపారు.

ఇప్పటికే విద్యార్థుల సంఖ్య, ఫీజు వివరాలు వంటి అంశాలు యూ-డైస్ దత్తాంశంలో నమోదు చేసినట్లు వివరించారు. అంతేకాక 03.11.2025 తేదీతో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు (డబ్ల్యూ.పీ. నం. 25772/2014) ప్రకారం ప్రైవేట్ పాఠశాలలు ఆర్టిఐ చట్ట పరిధిలోకి రావని స్పష్టంగా పేర్కొన్నట్లు గుర్తు చేశారు."ఈ తీర్పు నేపథ్యంలో ఆర్టిఐ పేరుతో పాఠశాలలపై జరుగుతున్న వేధింపులు తక్షణమే నిలిపివేయాలని అధికారులను కోరుతున్నాం," అని సుధీర్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో వాసుదేవరెడ్డి, పుష్కారి కార్తీక్ రావు, రాజన్న, శివ, రాఘవచారి, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రేటర్ వరంగల్ వరద ముంపు ప్రాంతాల నుండి శాశ్వత పరిష్కారానికి సమగ్ర ప్రణాళికలు రూపొందించాలి

**హనుమకొండ,నవంబర్04(తెలంగాణ ముచ్చట్లు):** గ్రేటర్ వరంగల్ నగరాన్ని వరద ముంపు ముప్పు నుండి శాశ్వతంగా రక్షించేందుకు సమగ్ర ప్రణాళికలను రూపొందించాలని హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఆదేశించారు. మంగళవారం హనుమకొండలోని కుడా కార్యాలయంలో మున్సిపల్, సాగునీటి పారుదల, రెవెన్యూ, కుడా, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో వారు సమీక్ష నిర్వహించారు. నగరంలో వరద ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం రూపొందించాల్సిన ప్రణాళికపై అధికారులు సవివరంగా చర్చించారు. నగర పరిధిలో ఉన్న ప్రధాన నాలాలు, చెరువులు, డ్రైన్లు, డ్రైన్ డక్టుల సామర్థ్యం, ఆక్రమణలు, ముంపు కాలనీలు, ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరద నీటి ప్రవాహ మార్గాలు, ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో పరిస్థితులపై సంబంధిత శాఖల అధికారులు సవివర నివేదికలను సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్లు మాట్లాడుతూ, గ్రేటర్ వరంగల్ నగరానికి భవిష్యత్తులో వరద ముప్పు లేకుండా ఉండేలా శాశ్వత ప్రణాళిక అవసరమని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు నిపుణుల సలహాలతో క్షేత్రస్థాయిలో పరిశీలించి, డ్రైన్ డక్టులు, రీటైనింగ్ గోడలు నిర్మాణం, నాలాలు, డ్రైన్ల విస్తరణ ద్వారా పటిష్ఠ ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. కాలనీల్లో నిల్వ నీరు కాకుండా నేరుగా బయటికి వెళ్లే విధంగా వ్యవస్థ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమీక్షలో అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, ఇరిగేషన్ అధికారి సత్య నారాయణ, రాంప్రసాద్, కుడా సీపీవో అజిత్ రెడ్డి, ఇంజనీరు భీమ్ రావు, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, సుమ, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన





ముప్పు శ్రీనివాస్ రెడ్డి

**నాగారం, నవంబర్ 04 (తెలంగాణ ముచ్చట్లు):** నాగారం మున్సిపాలిటీ పరిధిలో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు వేగవంతం అవుతున్నాయని నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం గోధుమకుంట ఎలిఫెంట్ ఎంక్లేవ్ కాలనీలో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణాల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తోంది. ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు నా వంతు కృషి కొనసాగుతుంది" అని తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని పేర్కొన్నారు.కార్యక్రమంలో గోధుమకుంట మాజీ ఎంపిటిసి మంచాల కిరణ్, జ్యోతి, ప్రవీణ్ కుమార్, కీసర మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుమతి, మాజీ వార్డ్ మెంబర్ చీర శేఖర్, కందాడి శ్రీనివాస్ రెడ్డి, చీర శ్రీశైలం, కాలనీ అధ్యక్షులు నాగభూషణం, కోశాధికారి రాహుల్, ప్రసాద్, రాజేష్, అనిల్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పలు మంది పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయింపు..





అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం బ్యూరో, నవంబర్ -4, తెలంగాణ ముచ్చట్లు;** ఆన్ లైన్ ర్యాండమైజేషన్ ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా లబ్ధిదారులకు కేటాయింపు చేశామని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేసి మాట్లాడుతూ, నేడు జరిగిన అలాట్ మెంట్ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.

రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో నిర్మించిన 48 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గతంలోనే లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేశామని, ప్రస్తుతం ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, ఏ లబ్ధిదారుడికి ఏ నెంబర్ ఇండ్లు కేటాయించాలనే అంశం పూర్తి పారదర్శకంగా ఎటువంటి పైరవీలు లేకుండా ఆన్ లైన్ ద్వారా కేటాయించామని అన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఆర్ఐ వహీద్, ఈడిఎం దుర్గా ప్రసాద్, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామారావు హత్యను పక్కదారి పట్టించేందుకే కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం





- **కేసును నీరుగార్చే ప్రయత్నాలు చేస్తున్న పోలీసులు**
- **పోలీసులు మీకు చేతకాకపోతే మాకు వదిలేయండి, పట్టుకుంటాం..**
- **సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు**

**ఖమ్మం బ్యూరో, నవంబర్ 4, తెలంగాణ ముచ్చట్లు;** చింతకాని మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం రాష్ట్ర నాయకుడు సామినేని రామారావుని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హత్య చేయించారని తాము ఏనాడు అనలేదని, కానీ తమకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అండ ఉందని కాంగ్రెస్ నాయకులే ప్రచారం చేసుకుంటున్నారని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్ రావు అన్నారు. సామినేని రామారావు హత్యకు నిరసనగా మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. చింతకాని చివర నుంచి గ్రామ ప్రధాన వీధుల గుండా స్థానిక బస్టాండ్ సెంటర్ వరకు నిరసన సాగింది. అక్కడ బహిరంగ సభ జరిగింది. ఆ తర్వాత నిరసన ప్రదర్శన స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు సాగింది. చింతకాని బస్టాండ్ సెంటర్లో జరిగిన బహిరంగ సభలో మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ సామినేని రామారావు హత్య జరిగి నేటికీ ఐదు రోజులు అవుతున్న పోలీసులు విచారణలో ఎటువంటి పురోగతి లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. రామారావుని పాతర్లపాడు కాంగ్రెస్ గుండాలు అత్యంత పాచవికంగా, దుర్మార్గంగా హత్య చేశారన్నారు. సామినేని రామారావుది రాజకీయ హత్య కాదని కాంగ్రెస్ నాయకులు పదేపదే ఆరోపణలు చేయటంలో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పాతర్లపాడులో కాంగ్రెస్ గెలవదని నిర్ధారణ కావడంతోనే రామారావుని కాంగ్రెస్ గూండాలు హత్య చేశారన్నారు. దసరా సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు గ్రామము నుంచి భారీ సంఖ్యలో జనం రావటంతో కాంగ్రెస్ నాయకులు తట్టుకోలేకపోయారని అందులో భాగంగానే రామారావుని హత్య చేశారన్నారు. సిపిఎం నాయకులకు మతిభ్రమించి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించటాన్ని తీవ్రంగా ఖండించారు. మతిభ్రమించే మాట్లాడుతున్నది మేము కాదు కాంగ్రెస్ నాయకులేనని, అందుకు పదేపదే తప్పుడు ప్రచారం చేయడమే నిదర్శనం అన్నారు.

రామారావు హంతకులను కాపాడేందుకే కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారానికి దిగారన్నారు. రామారావు హత్య జరిగి ఐదు రోజులు అవుతున్న పోలీసులు ఎందుకు నిందితులను అరెస్టు చేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇందులోనే పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అన్నారు. పదేపదే తప్పుడు ప్రచారం చేస్తే హత్య పక్కదారిని పట్టించవచ్చునని ఉద్దేశంతోనే కాంగ్రెస్ నాయకులు రామారావుపై దిగజారి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఇతర ప్రాంతాలలో హత్యలు జరగలేదా, అక్కడ హత్యలు ఎందుకు జరిగాయి అంటూ కాంగ్రెస్ నాయకులు లేవనెత్తుతున్నారంటే రామారావు హత్యను పరోక్షంగా తామే చేశామని కాంగ్రెస్ నాయకులు ఒప్పుకుంటున్నారన్నారు. పోలీసులకు రెండు మూడు రోజులు గడువు ఇస్తున్నాం, ఈ గడువులో రామారావు హంతకులను అరెస్టు చేయకపోతే తదనంతరం జరిగే పరిణామాలకు పోలీసులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని లేకపోతే జరిగే పరిణామాలకు బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి రాము వత్సవాయి జానకి రాములు గడ్డం కోటేశ్వరరావు ఆలస్యం రవి బల్లి వీరయ్య తోటకూరి వెంకట నరసయ్య యజ్ఞ నారాయణ దొడ్డ చంద్రరావు నక్కన బోయిన శాంతారావు దేశ బోయిన ఉపేందర్ షేక్ మౌలా మాదినేని రవి కాటబత్తిని వీరబాబు ఓబీనబోయిన అచ్చయ్య బయ్య శ్రీను బాలాజీ రామకోటయ్య రామలింగం నమ్మక కృష్ణమూర్తి మడుపల్లి కిరణ్ జల్లే పుల్లయ్య అన్ని గ్రామాల శాఖ కార్యదర్శులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వనజీవి రామయ్య.. సినిమా షూటింగ్ ప్రారంభోత్సవానికి ఎంపీ రఘురాం రెడ్డికి ఆహ్వానం

**ఖమ్మం బ్యూరో, నవంబర్ 4, తెలంగాణ ముచ్చట్లు;** పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా ప్రముఖ నటుడు బ్రహ్మాజీ ప్రధాన పాత్రలో తెరకెక్కనున్న సినిమా షూటింగ్ ప్రారంభోత్సవానికి రావలసిందిగా కోరుతూ..ఆ చిత్రం బాధ్యులు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డిని ఆహ్వానించారు. చిత్ర దర్శకులు వేముగంటి, ఖమ్మం నగరానికి చెందిన ఈ మూవీ మ్యూజిక్ డైరెక్టర్ బల్లేపల్లి మోహన్ మంగళవారం హైదరాబాద్ లోని ఎంపీ నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈనెల 21వ తేదీన బల్లేపల్లి లోని నేచర్ వ్యాలీలో జరిగే షూటింగ్ ఆరంభ వేడుకకు తప్పక హాజరు కావాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. లక్షలాది మొక్కలు నాటి, వాటి సంరక్షణకు జీవితాన్ని అంకితమిచ్చిన గొప్ప వ్యక్తి వనజీవి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా సినిమా అంటే.. భావితరాలకు స్ఫూర్తి నింపేలా ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.





## మిత్రుని కష్టసమయంలో తోడుగా నిలిచిన పదవ తరగతి స్నేహితులు

**పెద్దమందడ,నవంబర్04(తెలంగాణ ముచ్చట్లు):** అడ్డాకుల మండలం బలీదు పల్లి గ్రామానికి చెందిన పదవ సత్యనారాయణ ఇటీవల హైదరాబాద్ కోకాపేట్ ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. వెల్టూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో (1997 1998)బ్యాచ్ కలిసి చదువుకున్న తోటి స్నేహితులు విషయం తెలిసిన వెంటనే స్నేహితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ... మిత్రుడు జీవిత పోరాటంలో నిలబడేందుకు అండగా ఉండాలనే భావనతో, పదవ తరగతి క్లాస్‌మేట్స్ అందరూ ఒక చోట చేరి సహాయం చేయాలని నిర్ణయించారు.

ఆ నిర్ణయంతో తక్షణమే ప్రతి ఒక్కరు తమవంతు సహాయాన్ని అందిస్తూ, మొత్తం రూ.93,000/రూపాయల మొత్తాన్ని సేకరించారు. ఆ మొత్తాన్ని బాధితుడైన సత్యనారాయణ భార్యకు వ్యక్తిగతంగా అందజేశారు. ఈ సందర్భంలో స్నేహితులు మాట్లాడుతూ ..మనలో ఎవరికైనా ఇలాంటి కష్టకాలం వచ్చినప్పుడు మనమందరం కలసి సహాయం చేసుకోవాలి, అదే నిజమైన మానవత్వం, అదే నిజమైన స్నేహం" అని తెలిపారు.

పదవ తరగతి రోజుల నుండి ఒకే బంధంతో కొనసాగుతున్న ఈ స్నేహితులు సత్యనారాయణ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

అలాగే ప్రమాదం తర్వాత తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సత్యనారాయణ త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తూ అందరూ మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమం ద్వారా స్నేహితుల మధ్య మానవతా విలువలు, పరస్పర సహకారం ఎంత ముఖ్యమో మరోసారి చాటిచెప్పబడింది.

గ్రామ ప్రజలు, స్థానికులు కూడా క్లాస్‌మేట్స్ చేసిన ఈ మంచి పనిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో మాణిక్ వర్మ, ధనుంజయ, చందు రెడ్డి, శివకుమార్, బాలనాగి, సత్యనారాయణ కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు.



## మీనాక్షి నటరాజన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లెల ఆదిత్య రెడ్డి

**వనపర్,నవంబర్04(తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ ను ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలో వృత్తిపరుల కాంగ్రెస్ విభాగాన్ని బలపరచడం, యువ వృత్తిపరుల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, సామాజిక , రాజకీయ అవగాహన కార్యక్రమాలను విస్తరించడం, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా సంస్థ విస్తరణకు తీసుకోవలసిన చర్యలపై విస్తృతంగా చర్చ జరిగింది.

శ్రీమతి మీనాక్షి నటరాజన్ విలువైన సూచనలు, మార్గదర్శకాలు అందించారు. ప్రజలతో నేరుగా మేళవించే కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతి జిల్లా స్థాయిలో చురుకైన నాయకత్వాన్ని అభివృద్ధి చేయాలని ఆమె సూచించారు.

## మిథిలాంచల్ అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నాం

**జాలే, దర్భంగా సభలో అమిత్ షా**

**పాట్నా, నవంబర్**




మిథిలాంచల్ ప్రాంత అభివృద్ధికి ఎన్ డి ఏ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. జాలే, దర్భంగా ప్రాంతాల్లో జరిగిన భారీ ప్రజా సభలో మాట్లాడుతూ, కోసి నదిపై వంతెనలు, రైల్వే బ్రిడ్జ్ నిర్మాణం ద్వారా మిథిలాంచల్‌ను 'ఒకటిగా' కలిపినట్లు చెప్పారు.

దర్భంగా ఎయిర్‌పోర్ట్, ఎయిమ్స్ స్థాపన, మఖానా బోర్డు ఏర్పాటు వంటి కీలక ప్రాజెక్టులు ప్రాంతానికి కొత్త ఎత్తులు తెచ్చిపెడుతున్నాయని అమిత్ షా వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టులు ఆరోగ్య సేవలు, రవాణా సౌకర్యాలు, పరిశ్రమలు, స్థానిక ఉపాధి అవకాశాల పెరుగుదలను వేగవంతం చేస్తున్నాయని తెలిపారు.

దశాబ్దాలుగా ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న కనెక్టివిటీ సమస్యను ఎన్‌డిఎ పరిష్కరించిందని, రోడ్లు-రైల్వే ప్రాజెక్టులు వాణిజ్యం, ప్రయాణంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాయని పేర్కొన్నారు.

ప్రజలు భారీగా హాజరైన జాలే, దర్భంగా సభల్లో అభివృద్ధి పట్ల ఆసక్తి కనిపించిందని, రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసే దిశగా చర్యలు కొనసాగుతాయని హామీ ఇచ్చారు.

# వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పనిచేయాలి...






### ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీజ

**ఖమ్మం బ్యూరో, నవంబర్ -4, తెలంగాణ ముచ్చట్లు;** జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు రాబోయే 10వ తరగతి, ఇంటర్ పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా పని చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల పనితీరుపై ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత శాఖల అధికారులు, కెజిబివి, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్స్, కాంప్లెక్ హెడ్ మాస్టర్ లు, ఎం.ఈ.ఓ లతో సమీక్షించారు. ఎఫ్.ఆర్.ఎస్, అపార్, ఆధార్ కార్డు, పబ్లిక్ పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధత, తదితర అంశాలపై ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు చాలా కీలకమని, జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థల నుంచి 10వ తరగతి, ఇంటర్ చదివే పిల్లలు రాబోయే పబ్లిక్ పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వారానికి రెండుసార్లు ఫోన్ చేసి పిల్లల చదువుపై ఫాలో అప్ చేయాలని అన్నారు. విద్యార్థులు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారు పరిశీలించి, అందులో వారికి అవసరమైన మేర అదనపు శిక్షణ అందించాలని, ముఖ్యమైన పాఠ్యాంశాలను అనేకసార్లు బోధిస్తూ పాస్ అయ్యే విధంగా ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని, ప్రతి క్యాటగిరి లోని విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది ఎఫ్ఆర్ఎస్ లో వంద శాతం నమోదయి, హాజరు వేయాలని, విద్యార్థుల హాజరు శాతంపై శ్రద్ధ పెట్టాలని, గైర్హాజరవుతున్న విద్యార్థులను ఫాలో అప్ చేసుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థికి అపార్ నెంబర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు గల సమస్యలు గుర్తించి, త్వరితగతిన పరిష్కార చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ తెలిపారు. యుడైస్ పోర్టల్ లో నమోదైన ప్రతి విద్యార్థి వివరాలు నమోదు చేయాలన్నారు. మండల విద్యాధికారులు సమర్థవంతంగా పర్యవేక్షణ చేయాలన్నారు. మండలవారిగా, విద్యాసంస్థల వారిగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతం సమీక్ష చేసి, హాజరు శాతం 90 శాతానికి ఎక్కువగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, ప్రిన్సిపాళ్లు ఎవరి విధులు వారు సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. ఈ సందర్భంగా హైస్కూల్ హెడ్ మాస్టర్ల హ్యాండ్ బుక్ ను ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారులు, కేజీబివి ప్రత్యేక అధికారులు, కళాశాల ప్రిన్సిపల్స్, విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతులతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### డిఎం అండ్ హెచ్ ఓ డి.రామారావు





**ఖమ్మం బ్యూరో,నవంబర్ 4 , తెలంగాణ ముచ్చట్లు;** ప్రజలకు సేవలు అందించేందుకు ప్రభుత్వం కల్పించిన అన్ని అనుమతులతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, డి ఎం అండ్ హెచ్ ఓ డి .రామారావు అన్నారు. మంగళవారం డిఎంహెచ్ ఓ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం సత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడలో శ్రీ సాయి బాలాజీ నర్సింగ్ హోమ్ ను. ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ కుమార్ ను హాస్పటల్ నిర్వహణకు ప్రభుత్వ అనుమతులతో కూడినఅవసరమైన అన్ని సర్టిఫికెట్లను ఆయన పరిశీలించారు. అనంతరం ప్రజలకు మరుగైన వైద్య సేవలు అందించాలని , సీజనల్ వ్యాధుల ప్రభలుతున్న తరుణంలో జాగ్రత్తలు పాటించి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. ఆయన వెంట డాక్టర్ మహేష్, ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల సూపర్వైజర్ కే. పెద్ద పుల్లయ్య, పలువురు సిబ్బంది ఉన్నారు.

# సర్దార్ 150 యూనిటీ మార్చ్‌పై హైదరాబాద్‌లో డా. కే.లక్ష్మణ్ ప్రెస్ మీట్

**హైదరాబాద్, నవంబర్**

సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా చేపట్టిన "యూనిటీ మార్చ్ - Sardar@150" కార్యక్రమంపై హైదరాబాద్‌లోని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో కార్యాలయంలో బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే. లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. దేశ ఐక్యత, సమగ్రతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ పటేల్ సేవలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్దార్ వల్లభభాయ్ పటేల్ నాయకత్వం, దూరదృష్టి, దేశ సమైక్యత కోసం చేసిన మహోన్నత కృషి ఈ తరం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రాజ్యాల సమాఖ్యను ఒక తాటి కిందకు తెచ్చిన "ఇనుప మనిషి" సేవలను జాతీయ స్థాయిలో గుర్తిస్తూ 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు.

యూనిటీ మార్చ్ కార్యక్రమం ద్వారా దేశ వ్యాప్తంగా ఐక్యత, జాతీయతా భావనను మరింత బలపరచాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని డాక్టర్ లక్ష్మణ్ చెప్పారు. పటేల్ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లేలా అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, యువతకు ప్రేరణనిచ్చే సెమినార్లు నిర్వహిస్తున్నామని వెల్లడించారు.




"దేశ నిర్మాణంలో సర్దార్ పటేల్ చూపిన మార్గం ఎప్పటికీ అమరమైనది. ఆయన భావాలను కొత్తతరం హృదయాల్లో నాటడానికి యూనిటీ మార్చ్ ఒక ప్రేరణ స్థూపం" అని డా. లక్ష్మణ్ పేర్కొన్నారు.

# భారత్—శ్రీలంక బంధాలకు కొత్త ఊపు

**న్యూఢిల్లీ, నవంబర్ 4 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి):**

భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో శ్రీలంక ప్రతిపక్ష నాయకుడు సజిత్ ప్రేమదాస న్యూఢిల్లీ పర్యటనను ప్రారంభించారు. నవంబర్ 3 నుండి మూడు రోజుల పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, లోకసభ స్పీకర్ ఓం బిర్లాతో సమావేశమయ్యారు.

శ్రీలంక 2022లో ఎదుర్కొన్న ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడే విషయంలో భారత్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ప్రేమదాస ఈ సందర్భంగా రెండు దేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని విస్తరించే ప్రతిపాదనలు చేశారు. ముఖ్యంగా వాణిజ్య సౌకర్యం కోసం సంయుక్త పనివర్గం ఏర్పాటు, సమగ్ర పారిశ్రామిక-సాంకేతిక వాణిజ్య మండలం స్థాపన వంటి అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం.

భారత్ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి శాశ్వత సభ్యత్వానికి శ్రీలంక మద్దతు కొనసాగుతుందనీ, పునరుత్పాదక శక్తి, సెమీ కండక్టర్ రంగాలలో భారత పెట్టుబడులు శ్రీలంకకు అత్యంత ఉపయుక్తమని ప్రేమదాస అభిప్రాయపడ్డారు.

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ సోషల్ మీడియా పోస్టులో ఇండియా-శ్రీలంక సంబంధాలపై కీలక చర్చలు జరిగాయి. 'పక్కవారే మొదట' అనే భారత సూత్రంతో శ్రీలంక అభివృద్ధికి మేము ఎల్లప్పుడు తోడుంటాం" అని పేర్కొన్నారు. ఈ పర్యటనతో భారత్-శ్రీలంక మధ్య ఆర్థిక, పారిశ్రామిక, ప్రజాస్వామ్య విలువలు మరియు వ్యూహాత్మక సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయని నిపుణులు భావిస్తున్నారు.





తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## తెలంగాణ ముచ్చట్లు కథనానికి స్పందించిన అధికారులు

**వేలేరు,నవంబర్04(తెలంగాణ ముచ్చట్లు):** ఇటీవల తుఫాన్ ప్రభావంతో వేలేరు మండలకేంద్రంలో ఏర్పడిన భారీ వరదల కారణంగా ఎల్లమ్మగుడి వాగు వద్ద మిషన్ భగీరథ పైపులైన్ పూర్తిగా దెబ్బతిన్నది. ఈ అంశంపై "తెలంగాణ ముచ్చట్లు"లో ప్రచురితమైన వార్తకు అధికారులు వెంటనే స్పందించారు. సంబంధిత శాఖ సిబ్బంది తక్షణమే పైపులైన్‌ను మరమ్మతు చేసి, మండల కేంద్రంలో తాగునీటి సరఫరా తిరిగి సజావుగా కొనసాగేలా చర్యలు చేపట్టారు. ప్రజలు తాగునీటి సమస్యలు ఎదుర్కోకుండా వేగంగా చర్యలు తీసుకున్న అధికారులకు, సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన "తెలంగాణ ముచ్చట్లు" యాజమాన్యానికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# కేటీఆర్ నీ చెల్లి కవిత అడిగే ప్రశ్నలకు ముందుగా సమాధానం చెప్పు!

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- నియోజకవర్గ ప్రజలకు మెరుగైన పరిపాలన, వైద్య సేవలే మా లక్ష్యం –

**స్టేషన్ ఘనపూర్, నవంబర్ 04 (తెలంగాణ ముచ్చట్లు):**





"కేటీఆర్ అధికారం కోల్పోయినా అహంకారం మాత్రం కోల్పోలేదు...!" అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘాటుగా వ్యాఖ్యానించారు.
నియోజకవర్గ అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ——
"ప్రజలు అధికారాన్ని దూరం చేశారు కానీ కేటీఆర్‌లోని అహంభావం మాత్రం ఇంకా తగ్గలేదు. రోజూ మైక్ పట్టుకుని అసత్య ప్రచారం చేస్తూ తిరుగుతున్నారు. ముందు నీ చెల్లి కవిత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పు కేటీఆర్!" అని సవాల్ విసిరారు.

**నవంబర్ 2026 నాటికి రెండు భారీ నిర్మాణాలు పూర్తి**

స్టేషన్ ఘనపూర్ పట్టణంలో జరుగుతున్న ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్, 100 పడకల ఆస్పత్రి నిర్మాణ పనులను కడియం శ్రీహరి పరిశీలించారు.
అధికారులు, కాంట్రాక్టర్లతో సమావేశమై, పనులను నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.
"నవంబర్ 2026 నాటికి ఈ రెండు భవనాలను పూర్తి చేసి నియోజకవర్గ ప్రజలకు అంకితం ఇస్తాం. వైద్య సిబ్బంది, పరికరాలు, వసతులు – అన్నీ సిద్ధం చేస్తాం. భవనం మాత్రమే కాదు, ప్రజలకు అవసరమైన సౌకర్యాలన్నీ అందుబాటులో ఉండాలి" అని స్పష్టం చేశారు.

**1400 కోట్లు – 18 నెలల్లో పూర్తి ప్రణాళిక**

"ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అడిగిన వెంటనే మా నియోజకవర్గానికి 1400 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారు. 18 నెలల్లో ఆ అభివృద్ధి పనులు పూర్తవుతాయి. వందలాది రహదారులు, కార్యాలయాలు, ఆస్పత్రులు, మౌలిక వసతులు రూపుదిద్దుకుంటాయి" అని తెలిపారు.
కొంతమంది అభివృద్ధి పనులకు అడ్డం పడే ప్రయత్నం చేస్తున్నారని విమర్శిస్తూ, "ఇలాంటి వారిని ప్రజలు గుర్తుంచుకోవాలి. అభివృద్ధి అంటే మాటల్లో కాదు – మైదానంలో కనిపించాలి!" అని కడియం హెచ్చరించారు.
కేటీఆర్ అహంకారం తెలంగాణ ప్రజలే చెదరగొడతారు
కేటీఆర్‌పై తన దూకుడు కొనసాగిస్తూ కడియం శ్రీహరి అన్నారు:
"తెలంగాణ ఉద్యమం పేరిట ప్రజల నమ్మకాన్ని వాడుకున్నారు. ప్రజలు రెండుసార్లు అధికారంలోకి తెచ్చారు – కానీ కల్వకుంట్ల కుటుంబం మాత్రం తెలంగాణను పీక్కుతిన్నది."
"తెలంగాణ ఏర్పాటుకు ముందు కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు ఎన్ని? ఇప్పుడు ఎన్ని? ప్రజలకు చెప్పే ధైర్యం ఉందా కేటీఆర్?" అని ప్రశ్నించారు.



"తెలంగాణ రాష్ట్రం కోసం ప్రజలు కష్టపడ్డారు – కానీ మీరు మాత్రం లాభాలు చూసుకున్నారు. ఇప్పుడు మీ కుటుంబ సభ్యులకే నీపై నమ్మకం లేదు కేటీఆర్! ముందుగా నీ ఇంటి వ్యవహారం సరిచేసుకుని, ఆ తర్వాత ఇతరులపై విమర్శలు చెయ్యి," అని సూటిగా దెబ్బకొట్టారు.

**ప్రజల కోసం, అభివృద్ధి కోసం, నిబద్ధతతో ముందుకు**

"మా పని ప్రజల కోసం. పాలన అంటే మాటలు కాదు – కట్టడాలు, ఆస్పత్రులు, సౌకర్యాలు, పథకాలు ఉండాలి. కేటీఆర్‌లాంటి అహంకారులు కాదు, సేవకు అంకితమైన నాయకులు కావాలి" అని కడియం అన్నారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డీవో, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, ఆర్ అండ్ బి శాఖ అధికారులు, ఇతర శాఖల ప్రతినిధులు, కాంట్రాక్టర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్య శాఖలో ముగ్గురు అధికారులకు జాయింట్ డైరెక్టర్ పదోన్నతి

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

తెలంగాణ ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖలో ముగ్గురు డిప్యూటీ డైరెక్టర్లకు తాత్కాలికంగా జాయింట్ డైరెక్టర్ హోదాకు పదోన్నతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నవంబర్ 3 తేదీన విడుదల చేసిన ప్రభుత్వ ఆదేశాల ప్రకారం డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ సిఫారసుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు.
ఈ పదోన్నతి జాబితాలో ఎన్.కృష్ణవేణి, శ్వేతా మోంగా, బి.మంజునాథ్ నాయక్ పేర్లు ఉన్నాయి. వీరిలో కృష్ణ వేణిని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో, శ్వేతా మోంగాను మహిళా ఆరోగ్య సేవల నియామక బోర్డు కార్యాలయంలో, మంజునాథ్ నాయక్‌ను జాతీయ ఆరోగ్య మిషన్‌లో పోస్టింగ్ చేయాలని ఉత్తర్వులు పేర్కొన్నాయి.
పదోన్నతులు తాత్కాలికమైనవని, న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న పిటిషన్లు, అప్పీలు, తీర్పుల ఫలితాలపై ఆధారపడి ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. పదోన్నతి ఉత్తర్వులు అందిన తేదీ నుంచి పదిహేను రోజుల్లోగా కొత్త పదవిలో బాధ్యతలు స్వీకరించకపోతే, ఆ అధికారి పదోన్నతి హక్కు స్వయంచాలకంగా రద్దయ్యే అవకాశం ఉంటుందని ప్రభుత్వం తెలిపింది.





# నవీన్ గెలుపు జూబ్లీహిల్స్ అభివృద్ధిలో కీలక మలుపు

- పదేళ్లలో జరగని అభివృద్ధి రెండేళ్లలో చేసి చూపిస్తున్నాం
- కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం
- బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు రెండు తెలంగాణ అభివృద్ధి నిరోధకాలు

**జూబ్లీహిల్స్,నవంబర్04 (తెలంగాణ ముచ్చట్లు):** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో వెంగళరావునగర్ డివిజన్ జవహర్ నగర్ బస్తీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, తెలంగాణ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు స్పష్టమవుతోందని అన్నారు. బీజేపీకి మద్దతు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్న బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతోందని విమర్శించారు. గత పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం బీఆర్ఎస్ పని చేసిన సంగతి ప్రజలు మరచిపోలేదని గుర్తు చేశారు. నవంబర్ 11న జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.
ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, "జూబ్లీహిల్స్ అభివృద్ధి కొత్త దశలోకి అడుగుపెడుతోంది. పదేళ్లలో జరగని అభివృద్ధిని కేవలం రెండేళ్లలో చేసి చూపుతున్నాం. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం," అని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీలు తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునే శక్తులని పేర్కొన్నారు. ప్రజల మద్దతుతో జూబ్లీహిల్స్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా ఇన్‌చార్జ్ సరిత తిరుపతయ్య, వరంగల్ అర్బన్ జిల్లా యువ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వికారాబాద్‌లో బస్సు ప్రమాదం

**సిమెంట్ లారీని ఢీకొన్న కర్ణాటక బస్సు**

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

తెలుగు రాష్ట్రాల్లో వరుసగా బస్సు ప్రమాదాలు చోటుచేసుకుంటూ ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో, మరో ఘటన వికారాబాద్ జిల్లాలోని టాండూరు వద్ద నమోదైంది. కర్ణాటకానికి చెందిన ఆర్టీసీ బస్సు సిమెంట్ లారీని ఢీకొట్టిన ఈ ప్రమాదంలో పలువురు గాయపడ్డారు.
కర్ణాటకలోని కలబురిగి నుంచి టాండూరు వైపు ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సు, టాండూరు సమీపంలో ఎదురు దిశ నుంచి వస్తున్న సిమెంట్ లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒక ప్రయాణికుడి తలకు గాయం కాగా, బస్సు డ్రైవర్, కండక్టర్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.
సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని వాహనాలను తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ప్రమాదంతో రహదారిపై కొద్దిసేపటి పాటు రాకపోకలు అంతరాయం ఏర్పడ్డాయి. ఇటీవలి కాలంలో కర్నూలు, చేవెళ్ల ప్రాంతాల్లో బస్సు ప్రమాదాలు సంభవించిన నేపథ్యంలో, వికారాబాద్ ఘటన స్థానికుల్లో ఆందోళన పెంచింది. రోడ్డు భద్రతపై అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

# ఐకేపీ కేంద్రాల్లో రైతుల కష్టాలు

- ప్రభుత్వ నిర్లక్ష్యంపై బీజేపీ మండల అధ్యక్షుడి ఆగ్రహం
- రైతు ఏడ్చిన రాజ్యం ఎప్పుడూ బాగుపడదు"
- మంతుర్తి శ్రీకాంత్ యాదవ్

**ఎల్కతుర్తి, నవంబర్ 4 (తెలంగాణ ముచ్చట్లు):** ఎల్కతుర్తి మండలంలోని పలు గ్రామాల ఐకేపీ కేంద్రాలను సందర్శించిన భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ రైతుల సమస్యలను ప్రత్యక్షంగా విని ఆవేదన వ్యక్తం చేశారు.పది రోజులుగా వడ్లను నిల్వ ఉంచినా మిల్లులకు కేటాయింపు లేకపోవడం, కొనుగోలు ప్రారంభం కానందున రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు.ఐకేపీ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కూడా లేవని, వడ్లపై కప్పేందుకు తార్పాలిన్ పరదాలు అందించకపోవడం వల్ల తడిసి మొలకెత్తే



పరిస్థితి ఏర్పడిందన్నారు. "ఈ అకాల వర్షాల వల్ల వడ్లు చెడిపోతున్నాయి. రైతుల కష్టాలను పట్టించుకోని ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ఎలా చెప్పుకుంటుంది?" అని శ్రీకాంత్ యాదవ్ ప్రశ్నించారు.
ఎల్కతుర్తి యార్డు ఐకేపీ కేంద్రంలో సుమారు 20 లక్షల గన్నీ సంచులు ఉన్నప్పటికీ వాటిని రైతులకు ఇవ్వడం లేదని, అక్టోబర్ 25న కేంద్రం ప్రారంభించినప్పటి నుండి ఒక్క క్వింటాల్ వడ్లను కూడా కొనుగోలు చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. మిల్లుల కేటాయింపులో జాప్యం కమిషన్ బేరం కుదరకపోవడమేనా అని ప్రశ్నించిన ఆయన, "రైతులు ఆత్మహత్యలు చేసుకుంటేతప్ప ప్రభుత్వం స్పందించదా?" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు జరిగిన నష్టానికి వెంటనే పరిహారం చెల్లించి, వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. "ఇలాగే కొనుగోలులో జాప్యం కొనసాగితే రైతులతో కలిసి రోడ్లపైకి వస్తాం, ధర్నాలు చేస్తాం," అని హెచ్చరించారు.ఈ సందర్భనలో బీజేపీ నాయకులు కంచర్ల శంకరయ్య, జనగాం కిష్టయ్య, కోడం రమేష్, ఠాకూర్ సామ్సంగ్, అంబిర్ శ్రీనివాస్, అల్లికుమార్, దాసరి సాయి తేజ, బాడిశే కుమారస్వామి, మంతుర్తి తిరుపతి యాదవ్‌తో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in